

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విద్యా సంస్కరణలకు ఆద్యుడు ఆజాద్

సీఎం చంద్రబాబు ఘన నివాళి

4

విద్యారంగానికి మౌలానా సేవలు ఎనలేనివి

- మంత్రి లోకేష్ నివాళి



## ఆలోచనతో రండి..

# అవకాశాలు అందుకోండి

- పెట్టుబడులకు అనువుగా 175 నియోజకవర్గాల్లో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు
- కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే
- 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు జలాలిస్తాం
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కులు ప్రారంభించిన సీఎం

2



## ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు ప్రణాళికతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడాం
- గత పాలకులు విపత్తు నిధిని ఖాళీ చేశారు
- తుపాను నష్టాల అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు
- నష్ట నివారణపై సీఎం ముందస్తు చర్యలకు ప్రశంస
- ఆర్టీజీఎస్ వ్యవస్థ సేవలను కొనియాడిన కేంద్ర బృందం

4

## మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నా



- రూ.200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ
- మైనారిటీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి
- మౌలానా స్ఫూర్తితోనే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ఉర్దూ భాషాభివృద్ధికి కృషిచేసిన వారికి అవార్డుల ప్రదానం

6

## నేడు గృహప్రవేశ పండుగ!

- రాష్ట్రంలో సామూహికంగా 3 లక్షల గృహ ప్రవేశాలకు శ్రీకారం
- 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తోన్న కూటమి
- అన్నమయ్య జిల్లానుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

5

## నేడు ఢిల్లీకి మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. అంతకు ముందు ఉదయం 10.30 గం.లకు అమరావతిలోని వీఐటీ-ఏపీ యూనివర్సిటీలో సీఐఐ-ఎస్ఆర్ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో పాల్గొంటారు. అనంతర బయలుదేరి ఢిల్లీ వెళతారు. సాయంత్రం 4 గం.లకు విశాఖలో జరగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో మీడియా సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గం.లకు ఢిల్లీలో నిర్వహిస్తున్న యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొంటారు.

# కార్యకర్తే అధినేత



- పార్టీలో ప్రతీ కార్యకర్తకూ న్యాయం జరగాలి
- అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించాలి
- నెలాఖరులోగా అన్ని పార్టీ, నామినేటెడ్ పదవులూ భర్తీ చేస్తాం
- ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో జోనల్ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకోవాలి
- ప్రతిపక్షంలో ఉన్నప్పటి కంటే ఇంకా బలంగా పనిచేయాలి
- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశానిర్దేశం

8

## మన వేగంపై..

## పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనం

- ఏపీకి మరో కీలక పరిశ్రమ
- దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ పీసీబీ తయారీ యూనిట్
- నాయుడుపేట వద్ద ఏర్పాటు చేయనున్న సిర్మా SGS
- రూ.1,595 కోట్లు పెట్టుబడి, 2,170 అధిక నైపుణ్య ఉద్యోగాలు: మంత్రి లోకేష్ వెల్లడి

6

## మీకు భరోసాగా నేనున్నా..!



- వివిధ సమస్యలపై వచ్చినవారికి మంత్రి లోకేష్ హామీ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్
- ప్రజలు, టీడీపీ కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

7

## ఇచ్చిన మాట ప్రకారం..

## దివ్యాంగుడికి ట్రై స్కూటీ

- సొంత నిధులతో అందజేసిన మంత్రి లోకేష్
- మండపేట నియోజకవర్గం చెన్నూరుకి చెందిన దివ్యాంగుడికి మంత్రి అండ

8



## పీపీపీతో రాష్ట్రానికి అదనంగా 220 మెడికల్ సీట్లు

- పేదలకు అందుబాటులోకి కార్పొరేట్ వైద్య సేవలు
- రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు లభ్యం
- ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి

5




# ఆలోచనతో రండి..

# అవకాశాలు అందుకోండి

- **పెట్టుబడులకు అనువుగా 175 నియోజకవర్గాల్లో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు**
- **ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**
- **సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు**
- **కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే**
- **2026 నాటికి వెలిగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు జలాలిస్తాం**
- **కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు**
- **17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కులు ప్రారంభించిన సీఎం**

కనిగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. యువత ఆలోచనలతో ముందుకొస్తే పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ప్లగ్ అండ్ ప్లే విధానంలో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యుత్, నీటి సరఫరా, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను పార్కుల్లో కల్పిస్తూ పెట్టుబడులకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. అలాగే, 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1597 ఎంఎస్ఎంఈ సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సీఎం చేశారు. వీటితోపాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లనూ సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామికవేత్తలతోనూ సీఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు**

"పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం తగిన చేయూత అందిస్తుంది" అని సీఎం ప్రకటించారు. ఈ అంశంపై మాట్లాడుతూ "నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటిద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి 2 లక్షలమందికి పైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. 175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటమ్ కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభమవుతుంది. ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లను మన రాష్ట్రంనుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇంటినుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ బయో ఫ్యూయెల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. తక్కువ వ్యయంతో విద్యుదుత్పత్తి చేసేలా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్నాం. డ్రోన్ సిటీని ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నాం. సివిలియన్, డిఫెన్స్ అప్లికేషన్ల కోసం డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. రాష్ట్రానికి సెమీకండక్టర్ పరిశ్రమ కూడా త్వరలోనే ఏర్పాటవుతోంది. 14, 15వ తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా 8 లక్షలకుపైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

**గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి**

గత పాలనలో పరిశ్రమలు మూతపడ్డాయని.. పారిశ్రామికవేత్తలు రాష్ట్రంనుంచి పారిపోయారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ "చెత్తనుంచి సంపద సృష్టించడమే ఇప్పుడు కొత్త విధానం. కొత్తగా ఏర్పాటవుతున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు దీనిని అందిపుచ్చుకోవటం సంతోషదాయకం. దీనిద్వారా రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పారిశ్రామిక పార్కుల్లో విద్యుత్, నీళ్లు, రహదారులువంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉద్యోగాలు ఇవ్వటం కాదు... పారిశ్రామికవేత్తగా చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని నిరూపిస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రంలో 17 నెలల క్రితం పాలనాపగ్గాలు చేపట్టాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం" అని సీఎం వివరించారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేశారు. కరెంటు వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం చెల్లించారు. ఆ నిధులు వృధాకాకుండా ఉండివుంటే రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు కట్టుకునే వాళ్లం. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో ఛలోఛలో అని పారిశ్రామికవేత్తలు

(తరువాయి 3లో...)



# ఆలోచనతో రండి..
# అవకాశాలు అందుకోండి





2వ పేజీ తరువాయి..

రాష్ట్రం నుంచి వెళ్లిపోతే... ఇప్పుడు భలేభలే అంటూ రాష్ట్రానికి వస్తున్నారు. విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోంది. ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసం. కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఏపీనే. ప్రధాని మోదీ ఏది మొదలు పెట్టినా ఏపీలో తక్షణం అమలు చేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇస్తున్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా మంత్రి లోకేష్ పనిచేస్తూ సాధించి తీసుకువస్తున్నారు" అని సీఎం స్పష్టం చేశారు.

**సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం**

"రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తల్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆలోచనలే ఇప్పుడు ఆస్తి, రైతులు ఎఫ్‌పీఓలు పెట్టుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా కల్చర్, సేవలరంగంతోపాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లాలి.

ఎంఎస్‌ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు



కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకునేలా అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలు, తిరుపతి సహా మరికొన్ని ప్రాంతాలతో మరో రీజియన్‌గా అభివృద్ధి చేస్తాం. పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా తయారు చేస్తాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో సగటు తలసరి ఆదాయం గణనీయంగా పెంచేలా పనిచేస్తున్నాం. రామాయపట్నం పోర్టుకు దగ్గరే బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో సంపద సృష్టింస్తాం. అందులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

**వచ్చే ఏడాది వెలుగొండ ద్వారా నీళ్లు**

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. "ఈ ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు తీసుకొస్తాం. అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు విస్తరించాల్సి ఉంది. 2026లో వెలిగొండ పూర్తి చేసి నీళ్లిస్తాం. కనిగిరి ఇక కనకపట్నం అవుతుంది. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల్లో కరవు అధికంగా ఉంటుంది. ఈ నియోజకవర్గాలకు నీళ్లిస్తామని హామీ ఇచ్చాం. దాన్ని త్వరలోనే నెరవేరుస్తాం. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయింది. శ్రీశైలంనుంచే కాదు గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తాం. వైకుంఠపాళి వల్లే ప్రజల కష్టాలు తీరకుండా అలాగే ఉండిపోయాయి. భవిష్యత్తులో ఇది జరక్కూడదు" అని ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.








# ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు ప్రణాళికతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడాం
- గత పాలకులు విపత్తు నిధినీ ఖాళీ చేశారు
- తుపాను నష్టాల అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు
- నష్ట నివారణపై సీఎం ముందస్తు చర్యలకు ప్రశంస
- ఆర్టీజీఎస్ వ్యవస్థ సేవలను కొనియాడిన కేంద్ర బృందం



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌కు మొంథా తుపాను కారణంగా వాటిల్లిన నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేతరంగాలు దెబ్బతిన్నాయని.. అన్ని రంగాల్లో మొత్తంగా రూ.6384 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు కేంద్ర బృందానికి సీఎం వివరించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలోని కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చింది. రెండు బృందాలుగా వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించి తుపాను నష్టాన్ని అంచనా వేశామని వివరించింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించనట్టు తెలిపింది. మొంథా తుపాను, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితమయ్యాయని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.

దాదాపు 10 లక్షలమంది తుపానుతోపాటు భారీ వర్షాలకు ప్రభావితమయ్యారని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 9,960 ఇళ్లు నీట మునిగాయని, 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు 4,566 ఇళ్లు దెబ్బతిన్నట్టు వివరించింది. 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షలమంది రైతులు నష్టపోయారని కేంద్ర బృందానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేతరంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.

4,794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ స్తంభాలు నేల కూలినట్టు తెలిపింది. అలాగే 2,318 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో పేర్కొంది. మొంథా తుపానువల్ల నష్టపోయిన ప్రజల్ని ఆదుకునేందుకు 22 జిల్లాల్లో 1.92 లక్షలమందిని రిలీఫ్ క్యాంపులకు తరలించామని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయంగా అందించినట్టు కేంద్ర బృందానికి వివరించింది. రాష్ట్రంలో రహదారులు, విద్యుత్‌లాంటి మౌలిక సదుపాయాలను తక్షణం పునరుద్ధరించేందుకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది.

### త్వరితగతిన సాయం వచ్చేలా చూడండి

రాష్ట్రంలో జరిగిన తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున.. త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఏపీనుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా పంపుతామని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర బృందం.. త్వరితగతిన కేంద్రానికి సిఫార్సులు చేస్తామని వెల్లడించింది. ఆర్టీజీఎస్ నుంచి ముందస్తు హెచ్చరికలు పంపి సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడగలిగారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. రెస్క్యూ బృందాలను, వనరుల్ని ముందుగానే పంపి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించారని అభిప్రాయపడింది. గర్భిణుల్ని కూడా ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్యసేవలు సత్వరం అందేలా చూసిన విషయాన్ని కూడా గుర్తించామని కేంద్ర బృందం సీఎంకి తెలిపింది. భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చి పంటలు నీట మునిగినట్టు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించామన్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిబంధనలు సవరించేలా సిఫార్సు చేయాలని సీఎం కోరారు. పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఓవైపు రాష్ట్ర విభజన, మరోవైపు గత పాలకుల విధ్వంస పాలన ఏపీని తీవ్రంగా నష్టపరిచిందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. రాష్ట్ర విపత్తు నిధుల్ని కూడా దారి మళ్లించారని, కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా నిలిపివేశారని.. ఈ అంశాన్ని కేంద్రానికి కూడా నివేదించామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలన కారణంగా ఏర్పడిన లోటుపాట్లను సవరించుకునే ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం వివరించారు.

### సముద్ర కోత నివారణ పనులకు నిధులివ్వండి

తూర్పు కోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ తుపాన్ల కారణంగా నష్టం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి వివరించారు. సూళ్లూరుపేట నుంచి ఇచ్ఛాపురం వరకూ ఉన్న ప్రాంతాలు తుపాన్ల కారణంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని వివరించారు. తుపాన్ల గమనాన్ని గమనించేలా సాంకేతికత వినియోగిస్తున్నా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఆస్కారం లేదని.. ఫలితంగా ఆస్తి నష్టం జరుగుతోందన్నారు. అవేర్‌తోపాటు ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా వరద నియంత్రణను చేయగలుగుతున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా ముందస్తుగానే హెచ్చరికలు పంపి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి వివరించారు. గాలుల వేగాన్ని గుర్తించి ముందస్తుగానే విద్యుత్ సరఫరా నిలిపివేసి నష్టాన్ని కూడా తగ్గించినట్టు తెలిపారు. సముద్రపు నీరు, నదులు, వాగులనుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయన్నారు. తీరప్రాంతాల్లోని సముద్ర కోత నివారణకు వేర్వేరుచోట్ల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరారు. కోస్టల్ సీ ఎరోజన్ మిటిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పిడుగుల హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణ వ్యవస్థల ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించేలా చూడాలని కోరారు. సమావేశానికి సీఎస్ కె విజయానంద్, రెవెన్యూ, వ్యవసాయ, జలవనరుల, ఆర్థిక శాఖ, ఆర్టీజీఎస్ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## విద్యా సంస్కరణలకు ఆద్యుడు ఆజాద్

**- ఘన నివాళి ప్రకటించిన సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో అబుల్ కలామ్ ఆజాద్ పాత్ర మరువలేనిదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. “సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని నిరంతరం స్మరించుకోదగ్గది. ఆయన జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ.. జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు” అని పేర్కొన్నారు.

## విద్యారంగానికి మౌలానా సేవలు ఎనలేనివి

**- మంత్రి లోకేష్ నివాళి**



అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. వినూత్న సంస్కరణల ద్వారా దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా విశేషంగా కృషిచేశారని కొనియాడారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటున్న మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు గృహప్రవేశ పండుగ!

- **రాష్ట్రంలో సామూహికంగా 3 లక్షల గృహ ప్రవేశాలకు శ్రీకారం**
- **17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తోన్న కూటమి**
- **అన్నమయ్య జిల్లానుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

అమరావతి (చైతన్య రథం): ఎన్నికల మేనిఫెస్టో అమల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేరుస్తోంది. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లులేని పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం పూర్తిచేసిన ఈ ఇళ్లలో ఒకేమారు లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 3 లక్షల ఇళ్లలో లబ్దిదారుల గృహ ప్రవేశాలు జరుగనున్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దేవగుడిపల్లి గ్రామంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొనడంతో పాటు... రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించనున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- బీఎల్సీ కింద నిర్మించిన 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహప్రవేశాలు చేయనున్నారు. మొత్తంగా 3,00,192 ఇళ్లకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గృహప్రవేశాలు జరగనున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తోన్న ఇసుక విధానం ద్వారా దాదాపు ఉచిత ఇసుక విధానంతో 20 టన్నుల ఇసుక ఉచితంగా పొందేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది.

**పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత**

2014 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.73 లక్షలమంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశలవారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించింది. ప్రస్తుతం పూర్తిచేసిన ఈ ఇళ్లనే కాకుండా.. మరిన్ని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 3 లక్షల ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయా జిల్లాలనుంచి మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొంటారు.

# పీపీపీతో రాష్ట్రానికి అదనంగా 220 మెడికల్ సీట్లు

- **పేదలకు అందుబాటులోకి కార్పొరేట్ వైద్య సేవలు**
- **రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు లభ్యం**
- **ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి**

జగన్ ప్రభుత్వ విధానంకన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానంవల్ల రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తాయి. ఇందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయి. అలాగే రెండేళ్లలోనే పది మెడికల్ కాలేజీల నిర్మాణాలు, వైద్య సిబ్బంది నియామకాలు పూర్తై.. 1750 మెడికల్ సీట్లను రాష్ట్ర విద్యార్థులు త్వరగా పొందుతారు. జగన్ చేసినట్టు చేస్తే ఈ 1750 సీట్లు పొందాలంటే 15 ఏళ్లు ఎదురుచూడాలి. పీపీపీ విధానంలో నిర్మించే ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యసేవలు పేదలు పొందుతారు. రిజర్వేషన్లు, ఫీజులకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి. ఎలుకలను పట్టగలగడం ముఖ్యంగాని, అది నల్లపిల్లా? తెల్లపిల్లా? అనేది ముఖ్యం కాదు.

1995 -2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్‌కొక ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించారు. అందువల్లనే నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో 18, ప్రైవేట్‌రంగంలో 18, మొత్తం 36 మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో నడుస్తున్నవి. దీనివల్ల పేద విద్యార్థులు ఎక్కువమంది డాక్టర్లు కాగలిగారు. రాష్ట్రంలో వైద్యుల కొరత ఎక్కువకాకుండా ఉండేందుకు దోహదపడింది. కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడితే వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. అలాగే నేడు ప్రతి నలుగురు ఎన్ఆర్ఐలలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అందుకు కారణం ఆనాడు చంద్రబాబు అమలు చేసిన హైబ్రిడ్ విధానమే కారణం. విదేశాల్లో ఉద్యోగాలు పొందిన మన డాక్టర్లు, ఇంజనీర్లు వేలకోట్లు తమ తల్లిదండ్రులకు, తోబుట్టువులకు పంపిస్తున్నారు. కొందరు విదేశాల్లో డబ్బు సంపాదించి మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి వేలాది ఉద్యోగాలు కల్పించారు. ఇదంతా చంద్రబాబు హైబ్రిడ్ విధానాలవల్లే సాధ్యమైంది. చైనా, వియత్నాం హైబ్రిడ్ విధానాలు అమలుచేసి ఆ దేశాలు సంపన్న దేశాలుగా అభివృద్ధి అయ్యాయి. నార్త్ కొరియా, క్యూబా పిడివాదంతో హైబ్రిడ్ విధానాలు అవలంబించనందున వెనకబడిపోయాయి.

**మెడికల్ కాలేజీలపై జగన్ మొసలి కన్నీరు**

జగన్ విధానం రెంటికీ చెడ్డ రేవడిగా ఉంది. 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 15శాతం కేంద్ర కోటా పోగా మిగిలిన అన్ని మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలోనే ఉండేవి. రూ.10వేల ఫీజు చెల్లిస్తే సరిపోయేది. ఈ విధానాన్ని జగన్ మారుస్తూ జీఓ 107, 108, 133 విడుదల చేసి 50శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు కేటాయించారు. ఫీజులు కూడా భారీగా పెంచారు. సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరికి రూ.12 లక్షలకు పెంచారు. ఎన్నారై కేటగిరి ఫీజు రూ.20 లక్షలకు పెంచారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీలేదు. మెడికల్ కాలేజీల సీట్లు ప్రైవేటీకరించిన జగన్.. నేడు కార్చేది మొసలి కన్నీరు మాత్రమే. జగన్ విధానంలో 50శాతం సీట్లు ప్రైవేటుకు పోవడమేకాక మరో 15 శాతం సీట్లు కేంద్ర కోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాయి. ఈ విధంగా రెంటికి చెడ్డ రేవడి చేశారు.

పీపీపీ విధానంలో కేంద్ర కోటాలో 15శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదు. 10 మెడికల్ కాలేజీల్లో అదనంగా మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో అదనంగా 110 సీట్లతోపాటు ప్రైవేటు కోటాలో మరో 110 సీట్లు మొత్తం 220 సీట్లు పెరుగుతాయి. మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు పెరగడం ముఖ్యంగాని ఎవరు నిర్వహణ చేస్తారనేది ముఖ్యం కాదు. పీపీపీ విధానంలో కూడా 50 శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలోనే ఉంటాయి. జగన్ ప్రైవేటుకు కేటాయించిన సీట్లే పీపీపీ విధానంలో ప్రమోటర్ భర్తీ చేస్తారు. పీపీపీ కాలేజీల యాజమాన్య హక్కులున్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటాయి. రిజర్వేషన్లకు ప్రభుత్వ నిబంధనలే అమలు జరుగుతాయి. 33ఏళ్ల తర్వాత వాటి నిర్వహణ కూడా ప్రభుత్వ స్వాధీనమవుతుంది.

కరెంట్ కోతలు నివారించుటకు గతంలో పీపీపీ విధానంలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించడమైంది. నేడు 33 ఏళ్లు పూర్తి అయినందున అది తిరిగి ప్రభుత్వ స్వాధీనమైంది. జగన్ పాలనలో గంగవరం పోర్టును ప్రైవేట్‌వారికి అమ్మి వేశారు. విశాఖ స్టీలు ప్లాంటు భూములు అమ్మి వేయమని కేంద్రానికి జగన్ సలహా ఇచ్చారు. మెడికల్ సీట్లు ప్రైవేటీకరించింది కూడా జగనే. ఇప్పుడు జగన్ కారుస్తున్నది మొసలి కన్నీరు మాత్రమే.

**మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని జగన్**

మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ.8,480కోట్లు ఖర్చు చేస్తేనే అవి పూర్తై ఉండేవి. కానీ ఐదేళ్ల పాలనలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1550 కోట్లు మాత్రమే. ఇందులో ఒక రూపాయి కూడా రాష్ట్ర నిధులు జగన్ ఖర్చు చేయలేదు. ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే. పీజీ మెడికల్ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన రూ.700 కోట్లు కూడా దారి మళ్లించి స్పెషలిస్టు వైద్య విద్యకు నష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ వాస్తవానికి విరుద్ధంగా 17 కాలేజీలు నిర్మించినట్టుగా అబద్ధాలు చెబుతున్నారు. క్లాసులు ప్రారంభమైన ఐదు కాలేజీల్లో కూడా అరకొర సౌకర్యాలే కల్పించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే ఆనాడు రాష్ట్ర నిధులు ఎందుకు ఖర్చు చేయలేదు? త్వరగా ఎందుకు నిర్మాణాలు పూర్తిచేయలేదు?

**అభివృద్ధి.. సంక్షేమ పథకాలకు కోతపెట్టి మెడికల్ కాలేజీలు నిర్మించాలా?**


జగన్ విధ్వంస పాలనవల్ల నేడు కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కుంటుంది. ఇది అందరికీ తెలిసిందే. ఉన్న కొద్దిపాటి నిధులు రెండేళ్లలో మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే అభివృద్ధి.. సంక్షేమ పథకాలకు కోతపడవా? ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు కోతలు వేయాలా? రోడ్లు, పేదల గృహ నిర్మాణాలు నిలిపివేయాలా? ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎన్టీఆర్ వైద్య సేవ నిలిపివేయాలా? ఇవన్నీ దెబ్బతీసి పేదల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెంచాలనేది జగన్ ముఠా కుట్రగా ఉన్నది. అందుకే మెడికల్ కాలేజీలపై అబద్ధపు ప్రచారాలతో దండయాత్రలు చేస్తున్నారు. దీర్ఘకాలం రచ్చ చేయాలని తన బినామీల ద్వారా రచ్చ చేస్తున్నారు. తాను ఐదేళ్లలో చేయలేనిది కూటమి ప్రభుత్వాన్ని రెండేళ్లలో చేయమని ఎలా యాగీ చేస్తారు? మెడికల్ కాలేజీలపై జగన్ ముఠా చేస్తున్నది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేగాని రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు. హైకోర్టు బుద్ధిచెప్పినా జగన్ ముఠా బుద్ధి మార్చుకోలేదు. కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో నిర్మిస్తున్నారు. అలాగే ఉత్తరప్రదేశ్, జార్ఖండ్‌లాంటి రాష్ట్రాలలో కూడా ఈ విధానం అమలు చేస్తున్నారు.

**జగన్ పాలనలో వైద్య ప్రమాణాలు 10వ స్థానానికి దిగజారింది నిజంకాదా?**

నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014-19)లో 4వ స్థానంలో ఉన్న ఏపీని, జగన్ పాలన (2019-2024)లో 10వ స్థానానికి దిగ జార్చింది నిజమని ఆ నివేదిక స్పష్టం చేసింది. ఆరోగ్య సేవలు గొప్పగా అందించాననే జగన్ మాటలు శుద్ధ అబద్ధాలు మాత్రమే. విషపూరిత మద్యం ప్రభుత్వ షాపుల ద్వారా సరఫరా చేసి 35 లక్షలమంది పేదల ఆరోగ్యాలు పాడుచేశారు. వారి లివర్, కిడ్నీలు, మెదడు దెబ్బతిని సుమారు 30 వేలమంది మరణించారు. జగన్ పాలనలో సరఫరా చేసిన మద్యంలో విషపూరిత కెమికల్స్ ఉన్నాయని చెన్నై, బెంగుళూరు, చివరకు అమెరికా ల్యాబ్స్ కూడా స్పష్టం చేశాయి. వీటిపై జగన్ ప్రభుత్వం తగు తనిఖీలు చేయలేదు ఎందుకు? నేడు కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యంపై ఒకటి, రెండుచోట్ల ఆరోపణలు వస్తే వెంటనే బాధ్యులపై కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేయడమైంది. నాణ్యత పరీక్షల కోసం ఎక్సైజ్ సురక్ష యాప్‌ను వినియోగదారులకు అందించడమైంది. నాణ్యతా ప్రమాణాల కోసం 13 రకాల పరీక్షలు చేస్తున్నారు. ఇలా జగన్ ప్రభుత్వం ఎందుకు చేయలేదు? కల్తీ మద్యానికి జంగారెడ్డిగూడెంలో 27మంది పేదల ప్రాణాలు పోయాయి. బాధ్యులపై చర్యలు తీసుకోకపోగా సమర్థించారు. విజయవాడలో కల్తీ మద్యంవల్ల ఆర్గురి ప్రాణాలు పోయినా.. బాధ్యుడైన వైకాపా నేత మల్లాది విష్ణుపై చర్యలు తీసుకోలేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డిపై కల్తీ మద్యం కేసులున్నా జగన్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇలా ఐదేళ్ల పాలనలో విషపూరిత మద్యంపోసి లక్షలాది పేదల ఆరోగ్యాలు గుల్లచేసిన జగన్‌కు.. పేదల పేరుచెప్పే కనీస అర్హత ఉందా? పేదల ద్రోహి జగన్. పేదల పెన్నిధి చంద్రన్న అనేది కొండంత సత్యం కాదా? పీపీపీ విధానంలోనే మెడికల్ సీట్లు పెరుగుతాయి. త్వరగా కాలేజీ నిర్మాణాలు పూర్తవుతాయి. ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయి. రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు మన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి.

స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం జగన్ ముఠా అబద్ధపు ప్రచారాలతో అలజడి రెచ్చగొట్టే కుట్రలు చేస్తోంది. ఈ కుట్రల్ని తిప్పికొట్టాలి. స్వర్ణాంధ్రను సాధించుకుని తెలుగువారు దేశంలో అగ్రస్థానంలో నిలబడాలి.

**గురజాల మాల్యాద్రి**
**చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**



# మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

- ❑ రూ.200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ
- ❑ మైనారిటీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- ❑ వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి
- ❑ మౌలానా స్ఫూర్తితోనే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- ❑ మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ❑ ఉర్దూ భాషాభివృద్ధికి కృషిచేసిన వారికి అవార్డుల ప్రదానం





విజయవాడ (చైతన్య రథం): మైనారిటీ సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యా శాఖామంత్రిగా ఎన్నో సేవలందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీ పెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగుళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్‌లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్‌కట్టి అక్కడినుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టీడీపీదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలామంది ముస్లింలు లబ్ధి పొందారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత

"2025-26 బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీమేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని డిఎస్సీ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్‌వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన వెయ్యికిపైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్ల పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్‌లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## గత ప్రభుత్వం మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేసింది

'గత ప్రభుత్వం ఐదేళ్లూ మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వలేదు. గత పాలకులు షాదీఖానాల నిర్మాణాలకు పైసా కూడా ఇవ్వలేదు. నిలిచిపోయిన పనులన్నింటినీ ఎన్డీయే ప్రభుత్వం పూర్తిచేస్తుంది. నంద్యాల జిల్లాలో ముస్లిం ధార్మిక సమ్మేళనం ఇస్తెమా కార్యక్రమానికి రూ.1.75 కోట్లు మంజూరు చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డులు

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి నగదు ప్రోత్సాహకాలను సీఎం అందించారు. మౌలానా ఆజాద్ జాతీయ పురస్కారం కింద రూ.2.5 లక్షల నగదును అవార్డు గ్రహీతకు అందించారు. అలాగే అబ్దుల్ హక్ అవార్డు కింద 1.25 లక్షలు, రైజింగ్ స్పోర్ట్స్‌పర్సన్ విభాగంలో నలుగురికి లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని సీఎం అందించారు. దీంతోపాటు జీవన సాఫల్య పురస్కారానికి ఎంపికైన 8 మందికి రూ.25 వేల చొప్పున సీఎం అందజేశారు. ఉత్తమ ఉర్దూ అధ్యాపకులుగా ఐదుగురు, ఉత్తమ ఉపాధ్యాయులుగా 66మంది ఎంపికవ్వగా వారందరికీ రూ.10 వేల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించారు. ఉత్తమ విద్యార్థులుగా ఎంపికైన 58మందికి రూ.5 వేలు చొప్పున సీఎం అందించారు. కార్యక్రమానికి మంత్రి ఫరూఖ్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు హాజరయ్యారు.





# మన వేగంపై..పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనం

- ● ఏపీకి మరో కీలక పరిశ్రమ
- ● దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ పీసీబీ తయారీ యూనిట్
- ● నాయుడుపేట వద్ద ఏర్పాటు చేయనున్న సిర్మా SGS
- ● రూ.1,595 కోట్లు పెట్టుబడి, 2,170 అధిక నైపుణ్య ఉద్యోగాలు
- ● మంత్రి లోకేష్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): భారతదేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ పీసీబీ తయారీ యూనిట్ ఆంధ్రప్రదేశ్‌ను వస్తోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. తిరుపతి సమీపంలోని నాయుడుపేట వద్ద కొత్త యూనిట్ ఏర్పాటుకు సిర్మా SGS సంస్థ రూ.1,595 కోట్లు పెట్టుబడి పెడుతోందని ఎక్స్‌లో మంత్రి లోకేష్ తెలిపారు. దీంతో మన యువతకు 2,170 అధిక నైపుణ్య ఉద్యోగాలు రానున్నాయి. ఇది కేవలం పెట్టుబడి మాత్రమే కాదు. ఇది మన ప్రజలపై పెట్టుబడిదారుల నమ్మకానికి సంకేతం. మేము "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"ను కార్యరూపంలోకి తేవడంపై దృష్టి సారించాం. సిద్ధంగా ఉన్న భూమి, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలతో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాం. దీంతో పెట్టుబడిదారులు వేగంగా కార్యరంగంలోకి దిగిపోవచ్చు. నైపుణ్యమైన మానవ వనరులు, పోర్టులకు సామీప్యం వంటి ప్రయోజనాలతో అత్యాధునిక తయారీ పరిశ్రమలకు ఏపీ మొదటి ఎంపికగా నిలుస్తోంది.

"మాకు వేగం కావాలి – అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం" అని సైర్మా SGS మేనేజింగ్ డైరెక్టర్ జె.ఎస్. గుజ్రాల్ పేర్కొనడం.. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కి మించి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" ఏపీ ప్రత్యేకత అనే మన నమ్మకాన్ని ప్రతిధ్వనిస్తోంది. ఈ పెట్టుబడి.. దేశానికి ఏటా దాదాపు 70 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ దిగుమతి వ్యయాన్ని తగ్గించడంలో తోడ్పడటంతో పాటు, స్థిరమైన, విశ్వసనీయ సరఫరా వ్యవస్థను సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో శక్తివంతమైన ఎలక్ట్రానిక్స్ తయారీ ఎకో సిస్టంను నిర్మించబోతోంది. ఇది మన రాష్ట్రానికి, మన ప్రజలకు ఒక గర్వకారణమైన మైలురాయిగా మంత్రి లోకేష్ అభివర్ణించారు.

# మీకు భరోసాగా నేనున్నా..!

- ❑ వివిధ సమస్యలపై వచ్చినవారికి మంత్రి లోకేష్ హామీ
- ❑ టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్
- ❑ ప్రజలు, టీడీపీ కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి
- ❑ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలపై వినతి పత్రాలతో తరలివచ్చిన వారికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. సమస్యలు పరిష్కరించి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలు పరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్ని...

### అక్రమ కేసులతో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వేధించారు

టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర.. మంత్రి లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన 4.86 ఎకరాల వ్యవసాయ భూమిని వైసీపీ నేతలు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని కడప జిల్లా వేముల మండలం నల్లచెరువుపల్లెకు చెందిన కస్తూరి రామన్న ఫిర్యాదు చేశారు. తమ భూమిని సాగుచేయకుండా అడ్డుకుంటున్నారని, సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తమ భూమిని తిరిగి అప్పగించాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. దేవీపట్నంలో పునరావాస కాలనీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తున్న తన తల్లి 9 నెలల క్రితం మరణించారని, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కింద తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన కోడూరు అశోక్ విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పలు రాష్ట్రాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రి ప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, పెరవలికి చెందిన ఎమ్.రంగస్వామి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వైసీపీ హయాంలో తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించడంతో పాటు కష్టాల్లో ఉన్న తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ రాణిగారితోటకు చెందిన షేక్ గుల్జార్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆప్కాస్ కింద ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం చేస్తున్న తాను రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయానని, అయితే పొరుగు సేవల ఉద్యోగి కావడంతో తనకు దివ్యాంగ పెన్షన్ అందడం లేదని గుంటూరు జిల్లా ఉప్పలపాడుకు చెందిన యు.భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రేషన్ కార్డు పరిధిలో ఉండటంతో దివ్యాంగుడైన తన తండ్రికి కూడా వైసీపీ హయాంలో పెన్షన్ తొలగించారని వాపోయారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తాను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందానని, ఎలాంటి ఆధారం లేని తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ జక్కంపూడికి చెందిన అన్నె వసుంధర విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.











# కార్యకర్తే అధినేత

- పార్టీలో ప్రతీ కార్యకర్తకూ న్యాయం జరగాలి
- అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి
- నెలాఖరులోగా అన్ని పార్టీ, నామినేటెడ్ పదవులూ భర్తీ చేస్తాం
- ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో జోనల్ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకోవాలి
- ప్రతిపక్షంలో ఉన్నప్పటి కంటే ఇంకా బలంగా పనిచేయాలి
- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశానిర్దేశం



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలని, వారందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ మంత్రులు, జోనల్ కోఆర్డినేటర్లదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పార్టీకి కార్యకర్తే అధినేత అనే టీడీపీ విధానం పక్కాగా అమలు కావాలని, ఆ దిశగా ప్రతీ కార్యకర్తకు పార్టీలో ప్రాధాన్యం ఉండేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు లోకేష్ తేల్చి చెప్పారు. అధికారంలో ఉన్నామనే నిర్లక్ష్యం వద్దే వద్దని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసిగా పనిచేశారో, అంతకంటే ఎక్కువ పట్టుదలతో పనిచేసి కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఇంఛార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికలకు వ్యూహరచన చేయాలని జోనల్ కోఆర్డినేటర్లకు ఆదేశాలు ఇచ్చారు. జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట తెలుగుదేశం ఇంఛార్జ్‌ల సమన్వయం ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి వెళ్లి పార్టీ వ్యవహారాలపై జోనల్ కోఆర్డినేటర్లు సమీక్షించాలని సూచించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు మధ్య సమన్వయం పెంచే బాధ్యత జోనల్ కోఆర్డినేటర్లదేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా గ్రీవెన్స్ నిర్వహించి, అర్జీలు తీసుకుని వారి స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వైసీపీ ఐదేళ్లలో పెట్టిన అక్రమ కేసులపై సమీక్షించి చట్టపరంగా పరిష్కరిద్దామన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తామని లోకేష్ చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్లు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి నియోజకవర్గాలలో క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పెన్షన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు. వీటన్నింటిపైనా జోనల్ బాధ్యులు ఇచ్చిన నివేదికలను అధిష్టానం సమీక్షిస్తుందని తెలిపారు. ప్రమాద బీమా చెక్కులు తగిన సమయంలోనే బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని కోరారు. పార్టీ డైరెక్షన్‌లోనే ప్రతి నాయకుడు పనిచేసే విధంగా చూడాలన్నారు.

ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్‌లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట ప్రకారం.. దివ్యాంగుడికి ట్రై స్కూటీ

- సొంత నిధులతో అందజేసిన మంత్రి లోకేష్
- మండపేట నియోజకవర్గం చెన్నూరుకి చెందిన దివ్యాంగుడికి మంత్రి అండ

అమరావతి (చైతన్యరథం): గతంలో ఇచ్చిన మాట మేరకు దివ్యాంగుడికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ట్రై స్కూటీ అందజేశారు. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన దివ్యాంగుడు మెర్ల వెంకటేశ్వరరావు.. సీఎం చంద్రబాబుకు వీరాభిమాని. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న అభివృద్ధి పనులపై అభినందనలు తెలిపేందుకు గత నెలలో కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం చెన్నూరు నుంచి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని మంత్రి నిమ్మల కార్యాలయానికి దూరాన్ని కూడా లెక్కచేయకుండా వెంకటేశ్వరరావు ఆటోలో వచ్చారు. ఆ సందర్భంగా సీఎం చంద్రబాబుతో ఫొటో దిగాలనే కోరికను వెలిబుచ్చారు. దీంతో అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా కోరిక నెరవేరుస్తానని, ట్రై సైకిల్ అందజేస్తామని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు. దివ్యాంగుడు వెంకటేశ్వరరావు అభిమానానికి చలించిన మంత్రి నారా లోకేష్.. తన సొంత నిధులతో వెంకటేశ్వరరావుకు ట్రై స్కూటీ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజాదర్బార్‌లో వెంకటేశ్వరరావును కలిసి ట్రై స్కూటీ స్వయంగా అందజేసిన మంత్రి లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి ట్రై స్కూటీ అందుకోవడం పట్ల వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.

# – విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు –

## పెట్టుబడుల శకానికి శ్రీకారం

విశాఖపట్నం నగరంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు రాష్ట్రాభివృద్ధిలో మరో చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తిరిగి నూతన పెట్టుబడుల శకానికి ఏపీ శ్రీకారం చుడుతోంది. దేశ, విదేశీ దిగ్గజ కంపెనీలు, పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొనబోతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి తిరిగి గ్లోబల్ దృష్టి లభిస్తోంది.

**సీఐఐ సదస్సు -ఏపీ పునరుజ్జీవానికి నాంది**

"పెట్టుబడులే అభివృద్ధి మార్గం -అభివృద్ధే ప్రజల భవిష్యత్తు" అనే దృఢ సంకల్పంతో చంద్రబాబు, లోకేష్ చొరవ తీసుకొని నిర్వహిస్తున్న సదస్సు చరిత్రలో నిలవనుంది. పారదర్శక పాలన ద్వారా రాష్ట్రాన్ని దేశ విదేశాల్లో పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మార్చే లక్ష్యం అమలవుతోంది. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు పెట్టుబడుల శకానికి శ్రీకారం చుట్టనుంది. ఏపీ పునరుజ్జీవనానికి నాంది పలుకుతుంది. వేల ఉద్యోగాలకు, నూతన పరిశ్రమలకు, టెక్ దిగ్గజాలకు వేదికగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు 410 ఒప్పందాలు కుదరబోతున్నాయి. దీని ద్వారా రాష్ట్ర యువతకు 7.5 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశముంది. 20 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరవుతున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ పెట్టుబడిదారుల నమ్మకం తిరిగి వచ్చిన సంకేతంగా భావించవచ్చు. రాష్ట్రాన్ని డిజిటల్ ఇండియాలో గ్లోబల్ లీడర్‌గా మార్చే పునాదిగా సదస్సు నిలవనుంది. విశాఖ సీఐఐ సమ్మిట్ రాష్ట్రాభివృద్ధిని కొత్త అధ్యాయానికి తీసుకెళ్తోంది.

**పెట్టుబడుల పునరాగమనం**

2024లో ప్రభుత్వం మారిన తర్వాత కేవలం 17 నెలల్లోనే రూ.9.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలు చేసుకుంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్, గ్రీన్ ఎనర్జీ, టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్... ఇలా అనేక రంగాల్లో అనూహ్య పెట్టుబడులు రాష్ట్రానికి ప్రవహించాయి. ప్రభుత్వ సింగిల్ విండో క్లియరెన్స్, పారదర్శక విధానాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు వంటి చర్యల ద్వారా పెట్టుబడిదారుల నమ్మకం పెరిగింది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం 23 పాలసీలను ప్రకటించింది. పారదర్శక పారిశ్రామిక విధానం ద్వారా వేగంగా అనుమతులిస్తుంది. అవసరమైన భూసమీకరణ, మౌలిక సదుపాయాలను సకాలంలో కల్పిస్తుంది. స్కిల్ డెవలప్‌మెంట్, యూత్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తుంది. గ్రీన్ ఎనర్జీకు ప్రోత్సాహం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగుపడుతుంది. పారిశ్రామిక పార్కులు, కాంపొనెంట్ ఆటోక్లస్టర్స్ ఏర్పాటు కానున్నాయి. దాంతో గూగుల్, టీసీఎస్, ఆర్సెలార్ మిట్టల్, ప్రీమియర్ ఎనర్జీస్, సిర్మా ఎస్‌జిఎస్‌వంటి అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీనే ఎంచుకున్నాయి.

**విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేష్ మార్క్**

యువతకి 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో మంత్రి లోకేష్ అమెరికా, సింగపూర్, దావోస్, ఆస్ట్రేలియావంటి దేశాల్లోని పెట్టుబడిదారులను ప్రత్యక్షంగా కలిశారు. విదేశీ పెట్టుబడులకు అవసరమైన భూమి, పవర్, మౌలిక సదుపాయాలు, స్కిల్ మిషన్ ద్వారా కంపెనీల టార్గెట్‌ను దృష్టిలో ఉంచుకుని అనేక విభాగాల్లో ఒప్పందాలు తెచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనువైన వాతావరణాన్ని వివరించారు. గత ప్రభుత్వం విధానాల వలన పెట్టుబడిదారులకు రాష్ట్రంపై పోయిన నమ్మకాన్ని తిరిగి పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కల్పించడంలో యువనేత నారా లోకేష్ సఫలీకృతమయ్యారు. ఒక్క జూమ్‌కాల్‌తో రాష్ట్రానికి అతిపెద్ద ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఆర్సెలార్ మిట్టల్‌ను తీసుకొచ్చారు. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రతినిధులతో జరిగిన ఒక్క భేటీతో విశాఖకు అతిపెద్ద ఎఫ్‌డీఐని తెచ్చారు. ముంబైలో రిలయన్స్ ప్రతినిధులతో జరిగిన చర్చకు ఫలితంగా అతిపెద్ద బయో గ్యాస్ ప్లాంట్‌లను ప్రకాశం జిల్లాకు తీసుకొచ్చారు. ఈవిధంగా అనేక దేశాల్లో పర్యటించి రాష్ట్రానికి పెట్టుబడుల వరదను పారించారు మంత్రి నారా లోకేష్. 20 లక్షల ఉద్యోగాల కల్పనే తన లక్ష్యం, రాష్ట్రాభివృద్ధే తన ధ్యేయంగా పెట్టుకొని నిరంతరం శ్రమిస్తున్నారు. ఇప్పటివరకు నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సీఐఐ భాగస్వామ్య సదస్సు నిలవనుంది.

**గూగుల్ 'ది ఏఐ సిటి'**

మంత్రి నారా లోకేష్ కృషికి గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో 15 బిలియన్ డాలర్లు (రూ.1.33 లక్షల కోట్లు) భారీ పెట్టుబడి ప్రకటించడం, రాష్ట్రానికి అద్భుత గౌరవాన్ని తీసుకొచ్చింది. దీని ఫలితంగా ఏపీ గ్లోబల్ డిజిటల్ హబ్, ఏఐ హబ్‌గా మారుతుంది. ఇప్పటివరకు భారతదేశంలో టెక్నాలజీ రంగంలోనే ఇదే అతిపెద్ద పెట్టుబడి. ఈ ప్రాజెక్టు వలన 1.80 లక్షలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందనున్నాయి. విశాఖ ఏఐ, ఐటీ, డిజిటల్ సర్వీసుల మెట్రోగా అవతరిస్తుంది. ముంబైకు రెండురెట్లు సామర్థ్యంతో మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా గూగుల్ సంస్థ నిలవనుంది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందడానికి మైక్రోసాఫ్ట్ ఏవిధంగా గేమ్ ఛేంజర్ ప్రాజెక్టుగా నిలిచిందో.. నేడు గూగుల్ విశాఖకు రావడం వలన ఏపీ భవిష్యత్ అభివృద్ధికి గేమ్‌ఛేంజర్‌గా మారనుంది.

## పరిశ్రమల ఏర్పాటుతో..

# ఉపాధి కల్పనకు ప్రత్యేక కృషి

- **విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు**
- **మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కర్నూలు (చైతన్యరథం): పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్ట్‌లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం సృష్టించి, అనువైన పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్‌లో మెల్‌స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు కానున్న ఈ సంస్థ ద్వారా DGCA ఆమోదిత.. కమర్షియల్ పైలట్ లైసెన్స్, ప్రైవేట్ పైలట్ లైసెన్స్, మల్టీ ఇంజన్ రేటింగ్, ఇన్స్ట్రుమెంట్ రేటింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తారన్నారు. మొదటి దశలో రెండు ఎకరాల్లో రూ.100 కోట్లతో ఏర్పాటవుతున్న ఈ సంస్థ.. విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి దోహద పడటమే కాకుండా, రాష్ట్రం పైలట్ శిక్షణలో ప్రముఖ కేంద్రంగా తయారు కానుందని మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా మొదటి దశలో వంద మందికి ప్రత్యక్షంగా, 250 పరోక్షంగా ఉపాధి లభించనుందని, రెండవ దశలో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తి చేసి వంద మందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి శర వేగంగా సాగుతోందని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్ ద్వారా అనేక పరిశ్రమలు, డ్రోన్ సిటీ లాంటి ప్రాజెక్టులు రావడం వల్ల యువతకు విరివిగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్‌లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం వల్ల పైలట్ ట్రైనింగ్ కోసం విదేశాలకు వెళ్ళే అవసరం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు వల్ల విమానయాన రంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈఓ డా.వేణు గోపాల్, కర్నూలు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డిఐఓ ప్రవీణ్ రెడ్డి, డీఈ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**
**శిబ్యాలలో పారిశ్రామిక పార్కుకు శంకుస్థాపన**



రాయచోటి రూరల్(చైతన్యరథం): ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పార్కులకు శ్రీకారం చుట్టామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని శిబ్యాల గ్రామంలో మంగళవానం ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నా రు. మంత్రి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించినప్పుడే చదువుకు సార్ధకత ఉంటుంది.. మన ప్రాంతంలోనే ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలు వస్తే మన బిడ్డలకు ఉపాధి అవకాశాలు కలుగు తాయి..ఈ లక్ష్యంతోనే చంద్రబాబు ఆలోచించి ప్రతిఒక్క నియోజక వర్గంలో పెట్టుబడులు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు చైర్మన్ నాగేశ్వర్‌నాయుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ కొండ భాస్కర్‌రెడ్డి, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గాజు ల ఖాదర్‌బాషా, బోనమల ఖాదరవల్లి, కోడి శీను, సుధాకర్, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.250 కోట్లు ఎక్కడ ఉన్నాయో తేలాలి

- **వైవీ సుబ్బారెడ్డి విచారణలో నిజం చెబుతారా**
- **భూమన కరుణాకర్‌రెడ్డికీ నోటీసులు ఇవ్వాలి**
- **కల్తీ నెయ్యి దోషులను వెనకేసుకొస్తున్న వైసీపీ**
- **జగన్ పాలనలో తిరుమలను అపవిత్రం చేశారు**
- **మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**



మంగళగిరి (చైతన్యరథం): కల్తీ నెయ్యి దోషులను జగన్‌రెడ్డి వెనకేసుకొస్తున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురా ధ ధ్వజమెత్తారు. ఆయనపై 31 క్రిమినల్ కేసులు ఉన్నాయని, 16 నెలలు జైలుశిక్ష అనుభవించి, 16 ఏళ్లుగా బెయిల్‌పై తిరుగుతు న్నారని దుయ్యబట్టారు. సీబీఐ పిలిచినా కోర్టుకు రాకుండా.. వర్చు వల్‌గా హాజరవుతానంటూ రాజ్యాంగాన్ని సైతం పక్కన పెట్టారని ఆరోపించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2014లో టీడీపీ చేతిలో ఓడిపోయిన జగన్, 2019లో ఓటమి భయంతో సొంత బాబాయి వివేకా హత్యను సానుభూతి కోసం 'ట్రంప్ కార్డు'గా ఉపయోగిం చుకుని గెలిచారని సంచలన ఆరోపణ చేశారు. అంతే కాకుండా ఇసుక, లిక్కర్, అక్రమ మైనింగ్, గంజాయి మాఫియాలతో వేల కోట్లు దోచారని మండిపడ్డారు. చివరికి దేవాలయాలను వదలని హీన చరిత్ర ఆయనది. హిందువుల మనోభావాలపై, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల నమ్మకంపై గత ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి ప్రదర్శించిందని ఆరోపించారు. వెంకటేశ్వర స్వామిని ఏమాత్రం కొలవని వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి వంటి నాస్తికులను టీటీడీ చైర్మన్లుగా నియమించి ఈ పవిత్ర సంస్థ ను అపవిత్రం చేశారన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో కూడా నాస్తికుడిని చైర్మన్‌గా నియమించడం జరిగిందని గుర్తు చేశారు. అమరావతిలో టీటీడీ ఆలయం కోసం చంద్రబాబు కేటాయించిన స్థలాన్ని జగన్ ముఖ్యమంత్రిగా ఉండి కుదించడం కూడా హిందూ మతంపై కక్ష కట్టడానికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి ఏ మతస్థుడో స్పష్టంగా చెప్పలేరని, సాంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించలేదు. ఆయన సతీమణి తిరుమలకు రాదు.. ఓట్ల కోసం ఇంట్లో తిరుమల సెట్టింగ్ వేయించుకుని నాటకాలు ఆడతారు.. పంతులు తీర్థం ఇస్తే దులుపు కుంటారని విమర్శించారు. ఇది కేవలం 'కల్తీ నెయ్యి' కాదని, సబ్బులు, పెయింట్ల తయా రీకి వాడే రసాయనాలను కలిపి 'నెయ్యి వాసన' వచ్చే లిక్విడ్‌ను తయారు చేసి లడ్డూలో వాడారని స్పష్టం చేశారు. ఈ విధంగా 63 లక్షల కిలోల కల్తీ నెయ్యి/రసాయనాలు ఉపయోగించి, రూ.250 కోట్లకు పైగా డబ్బును దోచుకున్నారని విమర్శించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు టీడీపీ హెచ్చరించినా పట్టించుకోలేదని, అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో వచ్చిన సిట్ నివేదికలో ఈ కల్తీ నిజమని తేలిందని పేర్కొన్నారు. రసాయనాలు సరఫరా చేసిన బోలే బాబా అనే వ్యక్తి వైష్ణవి కంపెనీ ద్వారా వై.వి.సుబ్బారెడ్డితో ఒప్పందం కుదుర్చుకున్నారని, ఈ విషయంలో వై.వి.సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. వై.వి.సుబ్బారెడ్డి అన్న ప్రసాదా లను మలినం చేస్తే, కరుణాకర్‌రెడ్డి హయాంలో పరకామణిలో దొంగతనం జరిగిందని, దాని నుంచి అతన్ని కాపాడటానికి అతని ఆస్తులు రాయించుకోవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కల్తీ నెయ్యి స్కామ్‌కు సంబంధించి సిట్ విచారణలో వై.వి.సుబ్బా రెడ్డి నిజాలు బయటపెడతారా లేదా అనేది రాష్ట్ర ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న విషయం. ఒకవేళ ఆయన నిజాలు చెబితే వెనుక ఉన్నవారి నుంచి ఆయనకు 'గొడ్డలి పోటుకో' లేదా 'గుండె పోటుకో' గురయ్యే ప్రమాదం ఉందా అనే సందేహాలు భయాలు ప్రజల్లో ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో, దోచుకున్న రూ.250 కోట్లు ఎక్కడ ఉన్నాయో తేలాలని ప్రజలు ఆశిస్తున్నారు.

### భక్తుల మనోభావాలను దెబ్బతీశారు

తిరుమల లడ్డూను హిందువులు అత్యంత పవిత్రంగా పిల్లల అన్నప్రాశనలో సైతం వాడతారని, అలాంటి దాన్ని అపవిత్రం చేయడం కోట్ల మంది మనోభావాలను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు గారి వరకు టీటీడీ అభివృద్ధికి పాటుపడ్డారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత టీటీడీ చైర్మన్‌గా బి.ఆర్.నాయుడు గారిని నియమించడం వల్ల లడ్డూ, ఉచిత భోజనం నాణ్యత బ్రహ్మాండంగా మెరుగుపడ్డాయి. స్వయంగా వైసీపీ మాజీ మంత్రి పోలవరం ప్రాజెక్టుల గురించి తెలియని, ఇరిగేషన్ ప్రాజెక్టులంటే ఏమిటో తెలియని వ్యక్తి, గత ఐదేళ్లుగా 'లంబాడీ డ్యాన్సులు వేసు కుంటూ' కాలం గడిపి, చంద్రబాబు, ఆయన సతీమణిని దుర్భాష లాడిన వ్యక్తి ఎప్పుడూ ఇతరులను విమర్శించే 'మాట్లాడితే అశుభం తప్ప శుభం పలకని' అంబటి రాంబాబు కూడా టీటీడీ భోజనం బాగుందని వీడియో విడుదల చేశాడు. మరీ ఇతను ఏ గొడ్డలి పోటుకు గురిఅవుతాడో తెలియదు. ఉచిత భోజనశాలలో కాకుం డా కాంప్లెక్స్‌లో ఉన్న భోజన వసతి ఏర్పాటు చేసిన ఘనత కూట మి ప్రభుత్వానిది.. బీఆర్ నాయుడుది. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ పెట్టి అనేక విధాలుగా టీటీడీ అభివృద్ధి పథకంలోకి తీసు కెళ్లడమే కాకుండా దళితవాడల్లో సహా 500కు పైగా దేవాలయాలు కట్టి హిందూ ధర్మాన్ని కాపాడాలని ఈ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. టీటీడీని అపవిత్రం చేసి భక్తులకు ఉన్న నమ్మకాన్ని వైసీపీ నేతలు తుడిచిపారేశారు. వై.వి.సుబ్బారెడ్డిని ఈ స్కామ్ వెనుక ఉన్న అందరినీ ఖచ్చితంగా శిక్షించాలని, దోచుకున్న రూ. 250 కోట్లు ఎక్కడ ఉన్నాయో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. కరుణాకర్‌రెడ్డి కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.. అతనికి కూడా నోటీసులు ఇవ్వాలి. సిట్ బృందం మరింత దూకు డు పెంచి హిందూ మతం యొక్క నమ్మకాన్ని కాపాడాలని కోరారు. కిలో నెయ్యిలో ఒక 20 కిలోల రసాయనాలు కలిపితే అది కల్తీ నెయ్యి అంటారు. నెయ్యి అనేది లేకుండా రసాయనాలతో ఒక లిక్విడ్‌ను తయారు చేసి నెయ్యి అనే నామకరణం చేసి దాన్ని తీసుకొచ్చి లడ్డూలో కలిపారు. కల్తీ నెయ్యి కలిసిన లడ్డూ తిని అనారోగ్యం పాలైన వారందరిని ఆ వెంకటేశ్వర స్వామే కాపాడా రని పేర్కొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా సత్యసాయి శత జయంత్యుత్సవాలు

- ఆధ్యాత్మికత, భక్తిభావం చాటేలా ఏర్పాట్లు
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా వసతులు
- అధికారులకు మంత్రుల బృందం ఆదేశం




పుట్టపర్తి(చైతన్యరథం): పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం సభ్యులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత, ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం స్థానిక సాయి ఆరామంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. ఉత్సవాలకు సంబంధించిన సన్నాహాలు, భద్రతా ఏర్పాట్లు, వసతి, రవాణా, వైద్య సేవలు, ప్రజా సౌకర్యాలపై విస్తృతంగా చర్చించా రు. మంత్రుల బృందం చైర్మన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లను పూర్తి చేయడమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావం, శాంతి, ప్రేమ చాటేలా ఉత్సవాలను నిర్వ హించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని.. ఆ మేరకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొంటున్న దృష్ట్యా అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తి పట్టణంలో శుభ్రత, ట్రాఫిక్ నిర్వహణ, నీటి, విద్యుత్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

**ట్యాంక్‌బండ్‌పై జంగిల్ క్లియరెన్స్ చేయాలి**

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందుగానే లోటుపాట్లను సరి దిద్దుకుని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు ప్రారంభమై నప్పటి నుంచి ఏ రోజు ఎంతమంది భక్తులు వస్తారు, వారికి ఏర్పాటు చేసిన వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల న్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు చేయాలని, చిత్రావతి ట్యాంక్‌బండ్‌పై జంగిల్ క్లియరెన్స్ చేసి అభివృద్ధి చేయా లని సూచించారు.

**వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి**

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా 100వ జయంత్యుత్సవాలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేసి ప్రధానమంత్రి పర్యటనకు తగిన విధంగా ప్రతి అంశం పకడ్బందీగా అమలవ్వాలని సూచించారు. ప్రత్యేకంగా ఆరోగ్య శాఖ ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. ఆయన జిల్లా వైద్యాధికారులు, సూపరింటెండెంట్లు, వైద్య సిబ్బందితో మాట్లాడి వేడుకలకు విచ్చేసే భక్తులు, ప్రముఖులు, వృద్ధులు, మహిళలు, పిల్లలకు తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నా రు. పుట్టపర్తి ప్రాంతంలోని ప్రధాన రహదారులు, వసతి కేంద్రా లు, పలు ముఖ్యమైన పరిసర ప్రాంతాల్లో 24 గంటల అంబులెన్స్ సేవలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమీప ఆసుపత్రులు, ముఖ్యంగా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది నిరంతర విధుల్లో ఉండాలని, భద్రతా కారణాల దృష్ట్యా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రతి విభాగంలో ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది నిరంతర పహారాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రధాని మోదీ వస్తున్న సందర్భంగా వైద్య అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణ స్పందన ఇవ్వగల మొబైల్ మెడికల్ యూనిట్లు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.

**భక్తులకు సౌకర్యాలు కల్పించాలి**

సమావేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ సత్య సాయిబాబా జయంతి వేడుకలకు పకడ్బందీ చర్యలు చేపట్టి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పండుగ వాతావరణంలో జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఈ వేడుకల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ముఖ్యంగా నవంబరు 17 నుంచి 23 వరకు వివిధ ప్రముఖులు వస్తున్న నేప థ్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా ఆధ్యాత్మిక వైభవానికి తగిన రీతిలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణా ళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. పుట్టపర్తికి నలుదిక్కుల రోడ్ల మరమ్మతులు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా వస్తున్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలన్నారు.

**పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు**

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడు తూ పుట్టపర్తి సత్య సాయిబాబా జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సత్యసాయి బాబా మహాసమాధి దర్శన నిమిత్తం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యా లు కల్పించాలని, వాహనాలకు పార్కింగ్‌తో పాటు పట్టణంలో రాక పోకల ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు.

కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ భక్తులు పుట్టపర్తి రావడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 200 బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సంబంధిత అధికారులను సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాలకు కట్టుదిట్టం గా పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, డీఐజీ షిమో షి, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్ పాల్గొన్నారు.

# ఇంటికొక పారిశ్రామికవేత్త



- అదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం
- ఒకే రోజు 27 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చారిత్రాత్మక ఘట్టం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విశాఖ జిల్లా పెదగంట్యాడలో ఎంఎస్ఎంఈ పార్కుకి మంత్రి శంకుస్థాపన

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతి ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని విశాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం విశాఖ జిల్లా పెద గంట్యాడలో ఎంఎస్ఎంఈ పార్క్ కి మంత్రులు డీఎస్‌బీవీ స్వామి, వాసంశెట్టి సుభాష్, ఎంపీ శ్రీ భరత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి డీఎస్‌బీవీ స్వామి మాట్లాడుతూ....ఒకే రోజు రాష్ట్రంలో 27 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘట్టం అన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. విశాఖలో ఈ నెల 14,15న జరగనున్న సీఐఐ సదస్సు ద్వారా రూ.9.8లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి, వీటి ద్వారా యువతకు 7.8 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు, పలువురు కేంద్ర మంత్రులు హాజరవుతారు. పక్కా పెట్టుబడులు పెట్టే సంస్థలతోనే ఎంవోయులు కుదుర్చుకుంటున్నాం, గత వైసీపీ ప్రభుత్వం లాగా అడ్రస్ లేని కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకోవడం లేదు. పెట్టుబడుల ఆకర్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా సదస్సులు నిర్వహిస్తున్నాం. ఈ సదస్సు రాష్ట్ర యువత బంగారు భవితకు వేదిక కానుందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి తెలిపారు.

# ఎంఎస్ఎంఈ పార్కులతో పారిశ్రామిక విప్లవం

- సంక్షేమం, సంపద సృష్టి ప్రభుత్వ లక్ష్యం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కడపలో ఏడు యూనిట్లకు శంకుస్థాపన




కడప(చైతన్యరథం): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభు త్వం పాలన సాగిస్తూ స్థానిక వనరులతో సంపదను సృష్టించే ప్రణాళికలు, ముందుచూపుతో ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రశంసించారు. మంగళవారం పరి శ్రమలు - ఉపాధి కల్పనలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి పరిధిలోని పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలలోని 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో వీక్షిస్తూ స్థానిక కలెక్టరేట్ సభాభవన్ నుంచి కడప జిల్లాలో రూ.4,322 కోట్ల పెట్టుబడులతో 1179.64 ఎకరాల్లో 7 పరిశ్రమల యూనిట్లకు మంత్రి సవిత శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్‌లు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి లు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదరెడ్డి హాజరయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా.. అడుగులేస్తున్న ప్రభుత్వం మనది. ఒక వైపు ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ.. మరొకవైపు సంపద ను సృష్టిస్తూ లక్షలాది మందికి.. ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా వనరులను సమకూరుస్తున్న ముఖ్యమంత్రి ముందుచూపు ఉన్న గొప్ప నాయకుడు. అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి స్థానిక యువతకు పుష్కలంగా ఉపాధి అవకాశాలను అందించాలన్నదే ఆయన లక్ష్యం. ఈ రోజు జిల్లాలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, పులి వెందుల నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందన్నారు. వచ్చే సంవత్స రం లోగా ఆయా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయా లను సమకూర్చి స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు యూని ట్లు నెలకొల్పుకునే అవకాశం కల్పించడం జరుగుతుం దని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశ్రామిక విప్లవం మొదలైం దన్నారు. జిల్లాలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వేలాది ఎకరాల్లో.. పలు భారీ పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో.. త్వరలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ఎం శ్రీనివాస మూర్తి, పారిశ్రామిక వేత్తలు, సంబంధిత అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రానున్న రోజుల్లో 10 కోట్ల మంది లాక్‌పతి దీదీలు

- రైతు సేవకుడిగా వచ్చా..వారి సేవ దైవసేవగా భావిస్తా
- చంద్రబాబు గొప్ప ముందు చూపు ఉన్న వ్యక్తి
- దేశంలో వెంగళాయపాలెం వంటి చెరువులు
- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

గుంటూరు(చైతన్యరథం): రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లాక్‌పతి దీదీలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఏడాది లక్ష రూపాయల ఆదాయం కనీసం రావాలని, ప్రస్తుతం రెండు, మూడు కోట్లుగా ఉన్న లాక్ పతి దీదీల సంఖ్య పెంచుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వాటర్‌షెడ్ మహెూత్సవ్‌పై రెండురోజుల జాతీయ సదస్సు రెండవ రోజు గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో మంగళవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సామాన్య వ్యక్తిగా, రైతు సేవకుడిగా వచ్చానని, వారి సేవ దైవ సేవగా భావిస్తానని అన్నారు. చంద్రబాబు గొప్ప ముందు చూపు గల వ్యక్తి అని, పవన్‌కళ్యాణ్ దృష్టి, నరేంద్ర మోదీ ఆలోచనా విధానం వల్ల ఈ ముగ్గురి ఆలోచనా విధానం గొప్ప సమ్మేళనంగా ఉందన్నారు. వెంగళాయపాలెం వంటి చెరువులు దేశంలో ఇతర ప్రాంతాల్లో చేపడతామని చెప్పారు. రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లాక్‌పతి దీదీగా చేయాలని ప్రయత్నం జరుగుతుందని అన్నారు. మహిళా స్వావలంబనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన కింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలని సూచించారు. వివిధ కార్యక్రమాల కింద ఉత్పాదన పెంచే విధానం ఉందని, అందరూ మూడు పంటలు వేసు కునే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చిన్న సన్నకారు రైతుకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపడుతోందని, ఇతర పంటలపై దృష్టి మార్చే విధంగా అవగాహన కల్పించడం మంచి విషయమన్నారు. అటువంటి పంటల ఉత్పాదకాలను ఎగుమతులు చేయుటకు సహకారం అందిస్తామని



అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మీ శివరాజ్ సింగ్ చౌహాన్ మామ అండగా ఉంటారని చెప్పారు. పెమ్మసాని చంద్ర శేఖర్ హిందీ, హిందీ ప్రాంత వాసులను ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రశంసించారు.

### పల్లెలు దేశప్రగతికి పట్టుగొమ్మలు

కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లెలు దేశ ప్రగతికి పట్టుగొమ్మలన్నారు. 25 శాతం వర్షంపై ఆధారపడి ఉన్నాయి, వీటి కోసం ప్రధాన మంత్రి వాటర్‌షెడ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆలో చించారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మన రాష్ట్రం ఒక భాగం కావాలని ఆలోచించారని చెప్పారు. ఈ పథకాలు బాగా అమలుచేసి ఆదర్శంగా నిలవాలని రాష్ట్రానికి తీసుకువస్తున్నామని తెలిపారు. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు 40 శాతం యూరియా సరఫరా చేశారని తెలిపారు. రాష్ట్ర సమస్యల పట్ల మంత్రి పరిష్కారం ఇచ్చారని తెలిపారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు రూ.180 కోట్లు విడుదల చేశారని చెప్పారు. వెంగళాయపాలెం చెరువు మంచి నిర్వహణకు ఆలోచించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొబ్బరి మొక్కలు నాటామని, చేపలు, బాతులు పెంచి ఆదాయ వనరులు సమకూర్చడం జరుగుతోందని తెలిపారు. దేశంలో 5 వేలు కంటే ఎక్కువ జనాభా కలిగిన 20 నుంచి 25 వేల గ్రామాలు ఉన్నాయని, అటువంటి ప్రాంతాల్లో నీటి వనరులు పెంపుదలకు చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. తద్వారా ఆరోగ్యం, ఆహ్లాదం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి ఆలోచనా విధానంతో అనేక ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి చేపట్టడం జరిగిందన్నారు.

### భూగర్భజలాలు పెంపొందించుకోవాలి

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసి పట్టుకోకపోతే అనేక రకాలుగా నష్ట పోతామన్నారు. ప్రధాన మంత్రి చక్కటి కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. భూగర్భజలాలు పెంచుకోవాలి.. భూసారాన్ని పరిరక్షించుకోవాలి.. పంటలను సాగు చేసుకోవాలన్నారు. నీటిని వృథా చేయరాదన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయుటకు కృషి చేస్తున్నారని, మనం భాగస్వామ్యం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ దేశంలో తక్కువ ఫలసాయం ఇస్తున్న 50 లక్షల హెక్టార్ల భూమిని ఒకసారి నుండి ఎక్కువ సార్లు పంటలు వేసుకునే విధంగా మార్చడం జరిగిందన్నారు. పంట ఉత్పాదక ఆరు రెట్లు పెరిగి, రూ.20 వేల కోట్ల ఆదాయం లభించిందన్నారు. రైతు ఆదాయం 70 శాతం పెరిగిందన్నారు. భూగర్భ జలాలు మూడు మీటర్లు వరకు పెరిగిందన్నారు. చెరువులను పునరుద్ధరించడం జరుగుతోందని, నదీ ప్రాంతాలు కూడా పునరుద్ధరించుటకు చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ టి.క్రిస్టినా, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.శశిభూషణ్ కుమార్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీరాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్‌షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె.షణ్ముఖకుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మెరుగైన ధర.. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యం

- ప్రతీ మండలంలోనూ 'నైబర్హుడ్ వర్క్ ప్లేస్' ఏర్పాటు
- రైతన్నల పొలాల్లో సోలార్ యూనిట్లతో ఆదాయం
- గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి
- మొర్సపూడిలో ఫుడ్ పార్క్ పనులకు శంకుస్థాపన

ఏలూరు(చైతన్యరథం): రైతులు తాము పండించే పంటలకు మెరుగైన ధర కల్పించడమే ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యమని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. 60 పారిశ్రామిక ప్రాజెక్టులు, 51 ఎం ఎస్ఎంఈలు ప్రారంభోత్సవంలో భాగంగా ఏలూరు జిల్లా నూజి వీడు మండలం మొర్సపూడిలో రూ.102 కోట్లతో ఏర్పాటు చేయనున్న రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్‌ను పనులను మంగళ వారం ముఖ్యమంత్రి కనిగిరిలో వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేశా రు. నూజివీడు మండలం మొర్సపూడిలో రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ పరిశ్రమకు మంగళవారం మంత్రి కొలుసు పార్థసారథి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని వ్యవసాయపరంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేం దుకు విజన్ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అలు పెరగని కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు 20 కొత్త పారిశ్రామిక పాలసీలు తీసుకు వచ్చామని, అందులో ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ ఒకటన్నారు. వ్యవసాయ రంగాన్ని పారిశ్రామికరంగంతో సమ్మిళితం చేసి ఆహా ర ఉత్పత్తులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు




ఏర్పాటుచేయడం ద్వారా రైతులకు వారు పండించే పంటలకు మరింత మెరుగైన ధర అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. రైతులకు తాము పండించిన పంటలకు గిట్టుబాటు లేని పరిస్థితిని ఎన్నటికీ రానివ్వ కుండా రైతుల అవసరాలను ముందుగానే తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునే ప్రభుత్వం తమదన్నారు. రమణ సింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ ఏర్పాటుతో 700 మంది యువతకు ప్రత్యక్షంగా, 1500 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశా లు కలుగుతాయన్నారు. సంక్షేమంతో తోపాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతను ముఖ్యమంత్రి ఇస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వం కన్నా ఎక్కువగా సంక్షేమ లబ్దిని ప్రజలకు అంది స్తూనే, అభివృద్ధికి కృషిచేస్తున్నదన్నారు. ఈనాటి యువత ఉద్యోగం కోసం నిరీక్షించడం నుండి మరొకరికి ఉద్యోగం అందించే స్థాయికి తీసుకువెళ్లడమే స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యమన్నారు. ప్రపం చంలో ఎక్కడా లేని విధంగా మనరాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవవనరులు అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 'స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్' విధానం ద్వారా పెద్దఎత్తున దేశ విదేశాలలోని పెట్టుబడిదారులు మనదేశంలో పరిశ్రమలు పెట్టేందుకు ఆహ్వాని స్తూ, వారికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తున్నామని, దీనితో మన రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషిచేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రమ్ హెూమ్ చేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కోసం ప్రతి మండలంలోనూ 'నైబర్హుడ్ వర్క్ ప్లేస్' రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసే ఆలోచనలో ఉందన్నారు. పంటపొలాల్లో సాగుకు అడ్డులేకుండా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసి రైతులకు మరింత ఆదాయం అందించేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్ స్వర్ణాంధ్ర-2047 సాధనలో అందరూ భాగ స్వాములు కావాలన్నారు. రాష్ట్ర ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు భాస్కరరావు, విజయ మిల్క్ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎంపిపి శిరీష, ప్రభృతులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పారిశ్రామివేత్తకు ప్రభుత్వ ప్రోత్సాహకాల చెక్కును మంత్రి అందజే శారు. అనంతరం మంత్రిని రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ యాజమాన్యం గోగినేని బాబు, గోగినేని పద్మావతి, బాలాజీలు దుశ్శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి, గృహనిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జి, తహసీల్దార్, ఎంపీడీవో, పాల్గొ న్నారు. ముఖ్యమంత్రి కనిగిరిలో పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.



# స్ఫూర్తి ప్రదాత అబుల్ కలాం ఆజాద్

- జయంతి వేడుకల్లో నాయకులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నివాళి

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యా మంత్రిగా విశేష సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఏపీ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, ఏపీ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ బాషా, శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యులు ఏవీ రమణ, ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మ న్ మందలపు రవికుమార్, నేతలు మహమ్మద్ నూర్, గొట్టిపాటి రామకృష్ణ, బొద్దులూరు వెంకటేశ్వరరావు, చప్పిడి రాజశేఖర్, పోరా రామ కృష్ణ, కోడూరు అఖిల్, పర్చూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ మౌలా నా అబుల్ కలాం ఆజాద్ భారతీయ విద్యా వ్యవస్థకు చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సమగ్ర విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన దూరదృష్టి నాయకుడని, ఆయన ఆశయాల సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 16 నెలల్లోనే రూ.11.2 లక్షల కోట్ల పెట్టుబడులు

- 9.5 లక్షల ఉద్యోగాలు సాధించాం
- సీబీఎన్ అంటే ఒక బ్రాండ్
- ఆయనపై నమ్మకంతోనే పెట్టుబడిదారుల రాక
- తిరుపతి జిల్లాలో 2 పరిశ్రమలకు భూమి పూజ కార్యక్రమంలో మంత్రి నిమ్మల



తిరుపతి (చైతన్యరథం): ఏ ప్రాంత ప్రగతి అయినా అక్కడ మౌలిక వనరుల సద్వినియోగం, పారిశ్రామిక పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం శిరసనం బేడు, పాలచ్చూరు పరిధిలో 3ఎక్స్‌పెర్ ఇనోవెంచర్, దమ్ము బయో ప్యూయల్ పరిశ్రమలకు మంత్రి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికీకరణ ఎంత వేగంగా జరిగితే రాష్ట్రం అంతే వేగంగా అభివృద్ధి చెందుతుందనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ విశ్వాసంగా ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగానే నాలుగు దశాబ్దాల సుధీర్ఘ అనుభవం తో చంద్రబాబు, రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేయిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయంగా సీబీఎన్ అంటే ఒక బ్రాండ్, ఆయన సీఎంగా ఉన్నారంటే పారిశ్రామిక వేత్తలకు ఒక నమ్మకం, గౌరవమని చెప్పారు. ఈ నమ్మకంతోనే కూటమి ప్రభుత్వం వచ్చిన 16నెలల్లోనే రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. 9.5లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పన జరిగిందన్నారు.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీకి సంబంధించి 50 శాతం నెరవేర్చినట్లు అయిందన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పని చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గతం లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉంటే, నేడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడిదారులను ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఏపీ ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఏపీ ప్రయివేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీలతో పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించిందని వివరించారు. రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతిలను మెగా సిటీలుగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు, ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు.

**పరిశ్రమలను తరిమేసిన జగన్**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తుంటే, మళ్ళీ జగన్ రాడు అనే గ్యారంటీ ఇవ్వమంటున్నారని మంత్రి నిమ్మల అన్నారు. అంటే రాష్ట్ర పరువుని జగన్ ఏ స్థాయికి దిగజార్చుడో అర్థం చేసుకోవాలన్నారు. అతని అరాచక పాలన మూలంగా పారిశ్రామిక ప్రగతి కుంటుబడి పోయిందన్నారు. రాష్ట్ర విభజన కన్నా జగన్ పాలన వల్లే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తరలి పోయాయన్నారు. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధ సంస్థలు, జాకీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ, బిఆర్‌షెట్టి గ్రూప్, ట్రైటాన్ ఎలక్ట్రానిక్స్, వంటి పరిశ్రమలతో పాటు ఫార్చ్యున్ 500 కంపెనీలు జగన్ నియంతృత్వ పోకడలు, నిబద్ధతలేని విధానాల వల్ల పక్కరాష్ట్రాలకు వెళ్లిపోయాయని మంత్రి నిమ్మల విమర్శించారు. 'మరలా మేము వస్తే రప్పా,రప్పా నరుకుతాం, టెండర్లు రద్దు చేస్తాం' అంటూ జగన్ పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నాడని దుయ్యబట్టారు. రాయలసీమకు న్యాయం జరిగింది నాటి ఎన్టీఆర్ నుండి నేటి చంద్రబాబు హయాంలోనే అనే సత్యాన్ని ప్రజలు మరచి పోకూడదన్నారు. వృథాగా సముద్రంలో కలసిపోతున్న గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆ వివరాలను విశదీకరించారు. 5ఏళ్లలో వైసీపీ చేయలేని హంద్రీనీవా ప్రాజెక్ట్ పనులు, ఏడాదిలోనే పూర్తి చేసి 730 కి. మీ దూరంలోని కుప్పం వరకు కృష్ణా జలాలు తరలించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాల సమర్థ అమలు కూటమి ప్రభుత్వ ప్రత్యేకతగా చెప్పారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా కూటమి ప్రభుత్వం ముందుకెళు తోందన్నారు. జగన్ అరాచక, హింసాయుత, విద్వేషపూరిత పాలన వల్ల రాష్ట్రంలో యువత పై చెడు ప్రభావం పడిందన్నారు. యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా ఆత్మగౌరవంతో వారి కాళ్లపై వారు నిలబడేటట్లు చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. అందులో భాగంగానే పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోన్నట్లు మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

# వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌ను సాకారం చేద్దాం

- పారిశ్రామిక అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన



అనకాపల్లి (చైతన్యరథం): దేశ అభివృద్ధిలో పారిశ్రామిక రంగం అత్యంత కీలకం..వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్ సాకారం చేద్దామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు నిచ్చారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఎంఎస్ఎంఈ పార్కుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు ఇంటి కో ఐటీ ఉద్యోగి ఉండాలని మన ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అప్పుడు ఐటీ రంగంలో అడుగు పెట్టిన వారు నేడు ప్రపంచ వ్యాప్తంగా కీలక పదవుల్లో ఉన్నారు. నేడు ఇంటికో పారిశ్రా మికవేత్త నినాదం ఇచ్చారు.. దాన్ని అందిపుచ్చుకోవాలి. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ నినాదం ద్వారా రాష్ట్రాన్ని నిరుద్యోగ రహిత రాష్ట్రంగా మారుద్దామని పిలుపునిచ్చారు. కనిగిరి నుంచి సుమారు 87 పరిశ్రమల స్థాపనకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడం అభినంద నీయమన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అందుకు నేటి కార్యక్రమం ప్రత్యక్ష నిదర్శనం. గూగుల్ లాంటి ప్రఖ్యాతా కంపెనీ ఏపీలో అడుగు పెట్టడం అంత సులువుగా జరగ లేదని, ఆ ఒప్పందం వెనుక సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కష్టం ఎంతో ఉంది. సుమారు రూ.1.35 వేల కోట్ల పెట్టుబడి రావడం అంటే ఎంత కష్టపడితే ఒప్పందం జరిగిందో యువత ఆలోచించుకోవాలి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ అన్నాం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఒప్పందాలను పర్యవేక్షిస్తున్నాం. గత ఐదేళ్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడా నికి పారిశ్రామికవేత్తలు భయపడాల్సి వచ్చింది. 2014-19 మధ్య 15 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు జరిగితే.. తర్వాత వచ్చిన జగన్ రెడ్డి అన్ని ఒప్పందాలను నాశనం చేశాడు. విశాఖ కేంద్రంగా సద స్సులు నిర్వహించి పెట్టుబడులు ఆకర్షిస్తే.. జగన్‌రెడ్డి తరిమేశాడు. అదానీ డేటా సెంటర్, అమర రాజా బ్యాటరీస్, లులూ లాంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు. గత ఐదేళ్లలో సుమారు 10 లక్షల కోట్ల పెట్టుబడులు తరిమేశారు. ఇదే జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి గతంలో ఐటీ మంత్రిగా పనిచేసిన వ్యక్తి కోడి, గుడ్డు అంటూ కథలు చెప్పాడు. చదువుకున్న ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించడం ద్వారా మాత్రమే రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుంది. కలలు కనాలి వాటిని సాకారం కోసం శ్రమించాలని అబ్దుల్ కలాం చెప్పిన మాటను తప్పకుండా అమలు చేస్తున్నాం. గత ఐదేళ్లు పరిశ్రమలు లేక, ఉద్యోగాలు లేక అధ్వాన్నమైన పాలన కారణంగా యువత గంజాయి డ్రగ్స్‌కి అలవాటు పడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం. ఉత్తరాంధ్రకు అత్యంత కీలకంగా నిలిచే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11 వేల కోట్ల ఆర్థిక సాయం తీసుకొచ్చాం. రాష్ట్రంలో సుమారు 900కి. మీల తీర ప్రాంతం ఉంది. పోర్టులున్నాయి. పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో మరింత అభివృద్ధికి అవకాశం ఉంది. ఏటీసీ టైర్ గ్రూప్ 700 కోట్ల పెట్టుబడితో 300 మందికి ఉపాధి కల్పిస్తోంది. లారస్ లాబ్స్ రూ.706 కోట్ల పెట్టుబడితో 700 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఎస్ఎం సీ కార్పొరేషన్ రూ.80 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి కల్పిస్తోంది. బయో ఫోర్ ఇండియా ఫార్మా రూ.150 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి కల్పిస్తోంది. బాలాజీ ఆక్షన్ బిల్డ్ వెల్ రూ.1175 కోట్ల పెట్టుబడితో సుమారు 1000 మందికి ఉపాధి కల్పిస్తోంది. లారస్ బయో రూ.573 కోట్ల పెట్టుబడితో 250 మందికి ఉపాధి కల్పిస్తోంది. స్టైరాక్స్ లైఫ్ సెన్సెస్ రూ.88 కోట్ల పెట్టుబడితో 100 మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. లారస్ లాబ్స్ యూనిట్ 7 రూ.200 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి కల్పిస్తోంది. లారస్ సింథసిస్ రూ.250 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి కల్పిస్తోంది. మరోవైపు రవాణా మార్గాలు కూడా పుష్కలంగా అభివృద్ధి చెందుతున్నాయి. కనెక్టివిటీ పెరగడం ద్వారా పరిశ్రమల రాకకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. పెట్టుబడితో వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది. పరిశ్రమలకు అనుగుణంగా ఇప్పటికే అనేక పాలసీలు తీసుకొచ్చాం. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి



- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విశాఖలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ నగరం సెంట్రల్ పార్క్ సెంటర్ లోని ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఆహార నాణ్యతను మంత్రి పరిశీలించారు.విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి మంత్రి సూచించారు. మంత్రి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు పేద విద్యార్థుల అభ్యున్నతి కృషి చేస్తున్నారన్నారు. చదువే మనిషిని మహోన్నతునిగా చేస్తుందని, చదువు ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి డా. స్వామి ఉద్బోధించారు.

### ముస్లింల సంక్షేమం, అభివృద్ధిపై..

# సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కావటం చాలా సంతోషదాయకమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ముస్లిం మైనార్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. ముఖ్యమంగా మైనార్టీల విద్యకు తొలి ప్రాధాన్యతనివ్వడంతోపాటు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధి జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీ రామారావు కృషి ఫలితంగానే ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటయ్యాయన్నారు. ముస్లిం బిడ్డలకు సాంకేతిక విద్య అవకాశాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నేడు లక్షలాది మంది విదేశాలలో విద్యను అభ్యసిస్తున్నారంటే అందుకు కారకులు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏడున్నర శాతం ముస్లిం జనాభాకు మించి రెట్టింపు పథకాలు ముస్లిం వర్గాలకు అందుతున్నాయన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ముస్లిం మైనార్టీలకు దాదాపు 30 శాతంకు పైగా ఉద్యోగాలు లభించాయన్నారు. గత పాలకులు కబుర్లు చెప్పి కాలక్షేపం చేశారు తప్ప కనీసం వారి సొంత జిల్లా కడపలో హజ్ హౌస్ కూడా పూర్తి చేయలేకపోయారన్నారు.. విజన్ ఉన్న ముఖ్యమంత్రి



రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. 2003 వ సంవత్సరంలోనే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని సంకల్పించిన నాయకుడు, దూరదృష్టి గల నేత, ముస్లిం మైనారిటీల బంధువు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు..

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ, ఎండి యాకూబ్ భాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వారికి ఎంతో ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నాయన్నారు.

తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మౌలానా అజాద్ అవార్డులను ఆయా రంగాల్లో ప్రముఖులకు అందించారు.

కార్యక్రమంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు నసీర్ అహ్మద్, మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ నూరు భాషా/దూదేకుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా, స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ గౌస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ శా, మౌజంలు, ఇమాములు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ముస్లింలకు ఎల్లప్పుడు అండగా నిలిచేది సీఎం చంద్రబాబే
- ఐదేళ్ల వైసీపీ పాలనలో ముస్లింలకు అడుగడుగునా అన్యాయాలు, అవమానాలు, కన్నీళ్లే
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మైనార్టీ వర్గాలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారన్నారు. 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ముస్లింలు సంక్షేమంతో పాటు, పలు అభివృద్ధి ఫలాలను అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 వేల మంది ఇమామ్, మౌజమ్‌లకు రూ.90 కోట్లు కేటాయించాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఏపీజే అబ్దుల్ కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు విడుదల చేశాం, ఉర్దూ అకాడమికి రూ.10.8కోట్లు కేటాయించాం. బడ్జెట్ లో రూ.5,434 కోట్లు కేవలం ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. మైనార్టీ సబ్‌ప్లాన్ కు రూ.2,512 కోట్లు ఇచ్చి వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. పీఎం జన్ వికాస్ పథకం ద్వారా రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు 173.57 కోట్లు కేటాయించింది. ఎన్నికల్లో మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. మసీదులు, శ్మశానాలకు భారీగా నిధులు కేటాయించింది. షాదీ ఖానాలు, కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణానికి రూ.2.90 కోట్లు నిధులు విడుదల చేశాం. మైనార్టీ పథకాల అమలుకు రూ.104 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నేషనల్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద రూ.300 కోట్లు రుణాలు ఇస్తున్నాం. విజయవాడ సమీపంలో హజ్ భవన్, కడపలో హజ్ హౌస్ పూర్తికి చర్యలు తీసుకున్నాం. నెల్లూరులో బారా షాహీద్ రొట్టెల పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతుల కోసం ఖర్చు చేసింది. నూర్ బాషా/ దూదేకుల కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 100 కోట్లతో నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి డా. స్వామి తెలిపారు.

**ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్ రెడ్డి**

అధికారంలో ఉండగానే ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతనం నిలిపివేసిన జగన్ రెడ్డి... మసీదుల నిర్వహణను గాలికొదిలేశాడు. విజయవాడలో ఏపీ స్టేట్ హజ్ భవన్, కడప హజ్ హౌస్ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిలిపివేశాడు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో 60 వేల ఎకరాల్లో ఉన్న వక్ఫ్ భూముల్లో 32 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. దుల్హన్ పథకం కింద పెళ్లి కానుకలు రూ. లక్షకు పెంచుతానని ప్రకటించి ఒక్కరికి కూడా ఇవ్వలేదు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తానని మోసం చేశాడు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, విదేశీ విద్యాదరణ, దుల్హన్ వంటి 10 పథకాలను పథకాలను జగన్ రద్దు చేశాడు. మసీదుల మరమ్మత్తులకు నిధులు కూడా ఇవ్వలేదు. ఉర్దూ భాషాభివృద్ధిని పట్టించుకోలేదు. 5 ఏళ్ల వైసీపీ పాలనలో 50 మందికిపైగా ముస్లింలపై దాడులు జరిగాయి. 8 మందిని హత్య చేశారు. వైసీపీ హయాంలో ముస్లింలకు కనీస రక్షణ కూడా కరువైందని ఒక ప్రకటనలో మంత్రి డా. స్వామి దుయ్యబట్టారు.

## కాకినాడలో మంత్రి నారాయణ పర్యటన

- పలు పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన

కాకినాడ(చైతన్యరథం): పురపాలక మంత్రి పొంగూరు నారాయణ మంగళవారం కాకినాడ పోర్టులో మ్యాట్ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ, పెద్దాపురంలో సంతోషి మాత కారు గేటర్స్ పరిశ్రమ, తునిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారు. పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో ముందుగా చూసుకుంటారు. గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబడిదారులు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20లక్షల ఉద్యోగాల కల్పన కోసం




ముందుకెళ్తున్నాం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కూడా పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి వచ్చారు. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు జరగనున్నాయి. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సీఎం ముందుకెళుతున్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నాం. పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాలసీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా ఇస్తున్నాం. కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి. కాకినాడ పోర్టు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తిరుమల కల్తీ నెయ్యి దర్యాప్తులో సిట్ దూకుడు

- 9 గంటలపాలు టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి విచారణ
- టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి నోటీసులు

తిరుపతి (చైతన్యరథం): తిరుమల కల్తీ నెయ్యి కేసు విచారణలో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసులో సుప్రీంకోర్టు నియమించిన సిట్ అధికారులు కీలక వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, విచారణకు పిలవడంతో వైసీపీలో ప్రకంపనలు మొదలయ్యాయి. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని మంగళవారం సిట్ విచారించింది. కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించిన కాంట్రాక్టు వ్యవహారంలో ధర్మారెడ్డి పాత్ర ఏమిటని సిట్ అధికారులు ప్రశ్నించారు. దాదాపు తొమ్మిది గంటలపాటు సాగిన విచారణలో ధర్మారెడ్డి సహకరించలేదని సమాచారం. ధర్మారెడ్డిని బుధవారం కూడా సిట్ విచారించే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ బాబాయ్, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి నోటీసులు ఇచ్చింది. ఈనెల 13వ తేదీ విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీచేసింది. సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో లడ్డూ తయారీకి బోలే బాబా డెయిరీ నుంచి సరఫరా అయిన నెయ్యి రసాయనాలతో తయారు చేసిందని దర్యాప్తు బృందం ఇప్పటికే నిర్ధారించింది. దీంతో ఈ వ్యవహారంలో ఆయన పాత్ర, నిర్ణయాలపై సిట్ లోతుగా ప్రశ్నించే అవకాశం ఉంది. అయితే తాను లక్నోకు వెళ్తున్నందున 15వ తేదీన విచారణకు హాజరవుతానని సిట్‌కు సుబ్బారెడ్డి సమాచారం ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.



తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని 2024 ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆ సమయంలో అన్ని వేళ్లు వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి వైపు చూపించాయి. ఆ సమయంలో వైఎస్ జగన్ ప్రెస్ మీట్ పెట్టి చంద్రబాబు టీటీడీ ప్రతిష్ట మంట గలుపుతున్నారని, అటువంటి కల్తీకి ఆస్కారం లేదని ప్రకటించారు. తమ చిన్నాన్న ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల వేసుకునే గొప్ప ఆధ్యాత్మిక వేత్త అని.. ఆయన " సూపర్ స్వామి" అని తన చిన్నాన్నను సమర్ధించుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఆయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో వైసీపీలో కలకలం రేగింది.

చైతన్యరథం

# పరిశ్రమలకు నెల్లూరు అనుకూలం

- సమృద్ధిగా ఖనిజ సంపద, మెరుగైన రవాణా సౌకర్యాలు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- రామదాసుకండ్రిగలో 57 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన



నెల్లూరు (చైతన్యరథం): పారిశ్రామికంగా నెల్లూరు జిల్లా దూసుకుపోతోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. జిల్లాలోని వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగలో 57 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ఈ పార్క్‌కు శంకుస్థాపన చేసి, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపునిచ్చారు. నెల్లూరు కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వకారణమని పేర్కొన్నారు. కనిగిరిలో ప్రత్యక్షంగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, వెంకటాచలం మండలంలోని రామదాసుకండ్రిగ ప్రాంతంలో 57 ఎకరాల పార్క్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారని తెలిపారు. తొలి దశలో 28 ఎకరాల్లో రూ.5.50 కోట్ల వ్యయంతో వసతులు ఏర్పాటు చేసి పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు సిద్ధం చేయనున్నట్టు చెప్పారు. ఇదే కార్యక్రమంలో ఆత్మకూరులో రూ.150 కోట్ల పెట్టుబడితో 40 ఎకరాల్లో ఏర్పాటు చేసిన స్నేహ ఫామ్స్‌కు కూడా శంకుస్థాపన జరిగిందని సోమిరెడ్డి వివరించారు. కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులు, త్వరలో ప్రారంభం కానున్న దగదర్తి ఎయిర్‌పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలు, థర్మల్ పవర్ ప్రాజెక్టులు, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లతో నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా దూసుకుపోతుందని అన్నారు.

**సమృద్ధిగా ఖనిజ సంపద**

జిల్లాలో క్వార్ట్జ్, సిలికా, ఇసుక, మైకా వంటి ఖనిజాలు సమృద్ధిగా లభిస్తున్నాయని, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వెంకటాచలం మండలంలోని కంటేపల్లిలో 220 ఎకరాల ప్రభుత్వ భూమి, మనుబోలు మండలంలోని బండేపల్లి, మడమనూరు ప్రాంతాల్లో 150 ఎకరాల భూములు పరిశ్రమల స్థాపనకు అనువుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ రహదారులు, సాగర మాల రోడ్లు, రైలుమార్గాలు, చెన్నై, రేణిగుంట విమానాశ్రయాలతో పాటు త్వరలో ప్రారంభమయ్యే దగదర్తి ఎయిర్‌పోర్టు.. జిల్లాలో పారిశ్రామిక వృద్ధికి మరింత ఊతమిస్తాయని అన్నారు.

ముత్తుకూరు మండలంలో కృష్ణపట్నం పోర్టు పక్కనే రిలయన్స్ సంస్థకు కేటాయించిన 2600 ఎకరాల భూమి ప్రస్తుతం ఖాళీగా ఉందని సోమిరెడ్డి తెలిపారు. 2009లో అనిల్ అంబానీ కంపెనీ ఎకరా రూ.7.75 లక్షల ధరకు తీసుకున్న ఆ భూమి ఈరోజు వరకు వినియోగంలోకి రాకపోవడం విచారకరమని అన్నారు. వేలాది ఎకరాల భూముల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోవడంతో రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అనిల్ అంబానీ సంస్థలు సీబీఐ, ఈడీ విచారణలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ భూములను ప్రత్యామ్నాయ పరిశ్రమల కోసం ఇతర పారిశ్రామిక వేత్తలకు అప్పగించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. రెండు పంటలు పండే సారవంతమైన భూమిని ఇన్ని ఏళ్లుగా బీడుగా ఉంచడం సరికాదని వ్యాఖ్యానించారు.

వైసీపీ పాలనలో కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను తమిళనాడుకు తరలించడం రాష్ట్రానికి నష్టం కలిగించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని, పారిశ్రామిక వేత్తలు ఎటువంటి ఆందోళన లేకుండా పెట్టుబడులు పెట్టవచ్చని భరోసా ఇచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగబోయే ఇండస్ట్రియల్ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని సోమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీపీపీ మోడల్‌తో వైద్యవిద్యలో విప్లవం

- రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి 1750 సీట్లు
- పెరగనున్న 220 మెడికల్ సీట్లు
- వాస్తవాలు వక్రీకరించి ధర్నాల పేరుతో వైసీపీ డ్రామాలు
- ఏపీ సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): మెడికల్ కాలేజీల అంశంపై రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు ధర్నాల పేరుతో వైఎస్సార్‌సీపీ ప్రయత్నిస్తోందని ఏపీ సీడాప్ చైర్మన్ జి. దీపక్ రెడ్డి విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లి, ప్రజలను గాలికి వదిలేసిన వైఎస్సార్‌సీపీని ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చి తిరస్కరించారని, కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి కూడా రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ లాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. అందుకే ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్ అనేది పేద ప్రజలకు అనుకూలంగా ఉండే పాలసీ అని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ దీనిపై దుష్ప్రచారం చేస్తోందన్నారు. జగన్ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణం సాగిన విధానం చూస్తే, అదే వేగంతో కడితే అవి పూర్తి కావడానికి 20 ఏళ్లు పడుతుందని, అంటే మరో 20 ఏళ్ల వరకు పేదలకు మెరుగైన వైద్యం అందకూడదనేది వారి ఉద్దేశ్యమని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ కొత్త పీపీపీ విధానం వలన ప్రజలకు, విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పీపీపీ మోడల్ ద్వారా కేవలం 2 సంవత్సరాలలోనే నిర్మాణాలు పూర్తి అవుతాయి. దీనివల్ల పేదలకు త్వరగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. పీపీపీ విధానం ద్వారా మొత్తం 1750 సీట్లు మన విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి వస్తాయి. అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తాయి. వీటిల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 110 సీట్లు పెరుగుతాయి. పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనేది కూటమి లక్ష్యం. పీపీపీ మోడల్‌లో అంతర్జాతీయ స్థాయిలో వసతులు, హై క్వాలిటీ సిబ్బంది, అత్యాధునిక ల్యాబ్‌లు, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులోకి వస్తారు. కూటమి ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకువచ్చి ప్రజల మీద ఆర్థిక భారం పడకుండా చూస్తుంది. ఆసుపత్రుల్లో పాత విధానంలో 500 బెడ్స్ ఉంటే, కొత్త విధానంలో దాదాపు 1500 బెడ్స్ వస్తాయని తెలిపారు.

**ఐదేళ్లలో జగన్ చేసింది శూన్యం**

ఐదేళ్లలో వైద్య రంగంలో వైఎస్సార్‌సీపీ వైఫల్యాలను దీపక్‌రెడ్డి ఎత్తి చూపారు.



వైసీపీ ఐదేళ్ల పాలనలో మెడికల్ కాలేజీలకు పెట్టిన మొత్తం ఖర్చు రూ. 1550 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా పెట్టింది ఏమీ లేదు. ఇందులో ఒక రూపాయి కూడా రాష్ట్ర నిధులు జగన్ ఖర్చు చేయలేదు. ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే. జగన్ హయాంలో నర్సీపట్నం మెడికల్ కాలేజీకి (రూ. 500 కోట్లు అంచనా) కేవలం రూ. 11 కోట్లు, విజయనగరంలో (రూ. 500 కోట్లు అంచనా) రూ. 84 కోట్లు, పాడేరులో (రూ. 500 కోట్లు అంచనా) రూ. 116 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని లెక్కలు చెప్పారు. కొన్ని కాలేజీలకు కనీసం భూమి కేటాయింపులు కూడా చేయలేని వైఎస్సార్‌సీపీకి మెడికల్ కాలేజీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఐదేళ్ల పాలనలో 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఈ వాస్తవానికి విరుద్ధంగా 17 కాలేజీలు నిర్మించినట్లుగా అబద్ధాలు చెబుతున్నారు. క్లాసులు ప్రారంభమైన 5 కాలేజీల్లో కూడా అరకొర సౌకర్యాలే కల్పించారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ తనిఖీ చేసినప్పుడు, వాటిని 'మెడికల్ కాలేజీలు'గా కాకుండా 'పాఠశాలలుగా' నిర్మించారని రిపోర్ట్ ఇచ్చి సీట్ల కేటాయింపును తగ్గించారని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరూ రాష్ట్రంలో లేకుండా మంచి వైద్యం కోసం హైదరాబాద్, ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లారని విమర్శించారు. పేదలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. నీతి ఆయోగ్ రిపోర్ట్ ప్రకారం 2014-19లో వైద్య రంగంలో రాష్ట్రం 4వ స్థానంలో ఉంటే, 2019-24లో వైఎస్సార్‌సీపీ పాలనలో అది 10వ స్థానానికి పడిపోయింది. ఆసుపత్రుల్లో కనీసం పారాసెటమాల్ బిళ్లలు, దూది కూడా లేని పరిస్థితులు చూశాం. మరికొన్ని ఆసుపత్రుల్లో విద్యుత్ లేక మొబైల్ లైట్లతో సర్జరీలు చేయటం, ఆక్సిజన్ లేక 30 మంది మరణించిన బాధాకర పరిస్థితులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చూశామని గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలు రేపు వైఎస్సార్‌సీపీ చేయబోయే ధర్నాల 'నాటకాన్ని' అడ్డుకోవాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో వైద్య సదుపాయాలు తీసుకురావడానికి, పేదలకు అనుకూలంగా ఉండే విధంగా పీపీపీ మోడల్‌తో ముందుచూపుతో పనిచేస్తోందని దీపక్ రెడ్డి తెలిపారు.

# 39 లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

- మిగిలిన వారికి 6 నెలల్లోగా పూర్తిచేసేలా ప్రణాళిక
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు చేపట్టిన అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, నివారణ కార్యక్రమం 4.0 (ఎన్సీడీ) ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో 39 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీచేశారు. 'మహిళలకు నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు జరుగుతున్నాయి. మగ వారికి నోటి క్యాన్సర్ ప్రాథమిక (స్క్రీనింగ్ ) పరీక్షలు జరిగాయి. పరీక్షలు చేయించుకున్న వారిలో బ్రెస్ట్ క్యాన్సర్ 9,963 మంది, సర్వైకల్ క్యాన్సర్ 22,861 మంది మహిళలు అనుమానిత లక్షణాలు కలిగిన వారు ఉన్నారు. నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు కలిగిన వారు 26,639 మంది ఉన్నారు. వీరిని మరోమారు ఆయా ప్రాంతాల పీహెచ్‌సీ వైద్యులు పరీక్షలు చేసిన తరువాత అవసరమైన వారిని ఆయా జిల్లాల్లోని బోధనా సుపత్రులకు పంపుతున్నారు. అక్కడి ఆంకాలజిస్టులు మరోమా రు క్యాన్సర్ అనుమానిత కేసులను పరిశీలించిన అనంతరం 'వ్యాధి' నిర్ధారణ చేస్తారు. తదనుగుణంగా చికిత్స మొదలవు తుంది. ఈ చికిత్స నిమిత్తం బోధనాసుపత్రుల్లో ప్రత్యేకంగా '222' నెంబరుతో ఓపీ రూము కేటాయించారని మంత్రి వివ రించారు. గత ఎన్సీడీ 3.0లో కంటే గత సెప్టెంబరు 17 నుంచి ప్రారంభమైన ఎన్సీడీ 4.0 స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ ప్రాధా న్యంపై కాస్త సానుకూల మార్పు కనిపిస్తుందని వెల్లడించారు.

**మెప్మా రిసోర్స్ పర్సన్స్, వీవోఏల భాగస్వామ్యం**

రాష్ట్ర వ్యాప్తంగా 18 ఏళ్లు పైబడిన వారు 4.18 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. వీరిలో ఎన్సీడీ 3.0 ద్వారా 2.92 కోట్ల మందికి పరీక్షలు చేశారు. అయితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఫలితాలు అంచనాలకు దూరంగా ఉన్నాయని మంత్రి దృష్టికి రావడంతో మరోమారు క్యాన్సర్ గుర్తింపు స్క్రీనింగ్ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచాలని, సిబ్బందికి మరో మారు పునశ్చరణ తరగ తులు నిర్వహించాలని స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాలకను గుణంగా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. కాగా ఎన్సీడీ 3.0లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు సంబంధించిన ప్రశ్న లు 210 వరకు ఉన్నాయి. వీటిని ప్రస్తుతం 28 ప్రశ్నలకు పరిమితం చేశారు. ఆంకాలజిస్టుల ద్వారా సీహెచ్‌ఓలు, ఏఎన్ ఎంలకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసారి ప్రజల్లో పరీక్షల నిర్వహణపై చైతన్యం తెచ్చేందుకు మెప్మా రిసోర్స్ పర్సన్స్, సెర్ప్ పరిధిలోని విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లను భాగస్వాములను చేస్తున్నారు.

**సర్వైకల్ పరీక్షలు చేయించుకోవాలని ఆహ్వానం**

మహిళలు గర్భాశయ ముఖద్వార(సర్వైకల్) పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో 'మీ కుటుంబం కోసం ఒక చిన్న అడుగు వేయండి. ఆరోగ్య కేంద్రానికి రండి'..గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ ను నయం చేయొచ్చు అని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా రూపొందించిన ఆహ్వాన పత్రికను ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ పేరుతో ముద్రించింది. వీటిని సర్వే నిర్వహణ సమయంలో గ్రామీణులకు ఇవ్వనున్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ విధివిధానాల ఖరారులో ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు సలహాలు, సూచనలను వైద్యారోగ్య శాఖ పరిగణలోకి తీసుకుంది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



భీమిలి (చైతన్యరథం): జీవీఎంసీ 4వ వార్డు పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. నిడిగట్టు, నగరం పాలెం, కాపులుప్పాడ, జేవీ అగ్రహారం, చేపలుప్పాడలలో రూ.3.05 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణాలను నాణ్యతతో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీవీఎంసీ పరిధిలోని 1 నుంచి 8 వార్డుల్లో రూ. 150 కోట్లతో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఓ.అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ లోడగల అప్పారావు, పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథరావు, పోతిన ప్రసాద్, కొప్పల రమేష్, మొల్లి లక్ష్మణరావు, బోయి రమాదేవి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**•కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ అందుతున్న రిలీఫ్ ఫండ్**



కొత్తపేట (చైతన్యరథం): కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని, దీనితో నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అండ లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సహాయనిధి తోడ్పాటు అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 13మందికి రూ.5,26,868లు, రావులపాలెం మండలానికి చెందిన 7గురికి రూ.2,61,363లు, కొత్తపేట మండలానికి చెందిన 9మందికి రూ.5,16,619లు, ఆలమూరు మండలానికి చెందిన 8మందికి రూ.4,53,154లు మొత్తం 37మందికి(34 రీయింబర్స్మెంట్, 3 ఎల్ఓసీలు) రూ.17,58,004ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, ఈదాల సత్తిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలతో మీరు నిర్మించే బంధమే పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది : ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని చాగల్లు మండలం నెలటూరు గ్రామంలోని సీతారామ కళ్యాణ మండపంలో చాగల్లు మండల కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా తెలుగు దేశం జెండాను ఎగరవేసి, నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల అర్పించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన ఇన్‌ఛార్జ్‌లతో ప్రమాణస్వీకారం చేయించి, వారికి పార్టీ పట్ల విశ్వాసం, ప్రజల పట్ల నిబద్ధత, సేవా భావం కలిగిన నిజమైన కార్యకర్తలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నిలిచిన పార్టీ. మనందరం ఒకే కుటుంబం, పార్టీని స్థాపించిన మహానేత అన్న ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రతి కార్యకర్తలో ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని రగిలిస్తోంది. ఆయన చూపిన ప్రజాహిత దిశ, విలువలు మన పార్టీ ఆత్మగా నిలిచాయి. మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిస్వార్థ నిబద్ధత ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు స్ఫూర్తిదాయక మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి. ఈ విలువలే మన పార్టీ బలమని ప్రతి బూత్ స్థాయిలో మన పసుపు జెండా ఎగురవేయడం మన కర్తవ్యమన్నారు. ప్రజలతో మీరు నిర్మించే బంధమే పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందువల్ల ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి, వారి సమస్యలు వినండి, వారి ఆశలను అర్థం చేసుకోండి, వాటి పరిష్కారం కోసం కృషి చేయండి, సేవ, సమర్పణ, సత్యం, శ్రమ ఇవే మన పార్టీ విజయ రహస్యమన్నారు.

## మాకవరపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన

**•వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... శిలాఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. 1500 మందికి ఉద్యోగావకాశాలు**



అనకాపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలం యరకన్నపాలెంలో ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్) పార్కు ఏర్పాటుకు మంగళవారం అంకురార్పణ జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సంకల్పం వల్ల మన ప్రాంతం ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రంగా మారేందుకు మొదటి అడుగు పడిందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. ఉద్యోగ నియామకాల్లో తొలుత నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అదనంగా మిగిలిన వాటిలో మాకవరపాలెం మండలానికి చెందిన వారికే అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. రాచపల్లి గ్రామం వద్ద గల 410 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నారని, అందులో భాగంగా మొదటి దశలో 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేస్తారని స్పీకర్ వివరించారు. "ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త" ఉండాలన్నదే ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన అని కొనియాడారు. భూములు ఇస్తున్న రైతులకు చట్ట ప్రకారం పూర్తి నష్టపరిహారం అందజేస్తామని, ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని పారదర్శకంగా అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతం గ్రామాలు, ఇళ్లకు దూరంగా ఉండటంతో పరిశ్రమలకు చాలా అనుకూలమైనదని, పర్యావరణానికి, ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రణాళికలు రచిస్తున్నారని తెలిపారు. యలమంచిలి రైల్వే స్టేషన్‌కు ఈ ప్రాంతాన్ని మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక రోడ్డు నిర్మిస్తామని వెల్లడించారు. కాఫీ పరిశ్రమ ఏర్పాటుతో మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఇలాంటి పరిశ్రమలతో మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని, వచ్చే పరిశ్రమలను పాడుచేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు : మంత్రి పయ్యావుల



అనంతపురం (చైతన్యరథం): యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సిరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సుకు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని ఆదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోందన్నారు. భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవుపలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. రేపు విశాఖలో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. గతంలో కార్పోరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు: ఎమ్మెల్యే సునీత

**●13వ తేదిన జరగనున్న ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి**

**●పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**●ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచన**



రాప్తాడు (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కమిటీల్లో స్థానం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్, మండల పార్టీ కమిటీలను ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 13న ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తన క్యాంప్ కార్యాలయంలో మండల, క్లస్టర్ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. 13వ తేదిన అనంతపురం బైపాస్, కక్కలపల్లి క్రాస్ లోని ఆర్ కన్వెన్షన్ నందు జరిగే సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కమిటీలలో ఎంపిక చేయబడిన సభ్యులందరూ వచ్చేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ కమిటీల్లో చోటు ఉంటుందన్నారు. పార్టీ అధిష్టానం కూడా ఐవీఆర్ఎస్ తో పాటు వివిధ మార్గాల్లో అన్ని పరిశీలించిన తర్వాతనే కమిటీలు ప్రకటిస్తోందన్నారు. కార్యకర్తలు జై కొట్టిన వారికే పదవులు ఉంటాయన్నారు. భవిష్యత్‌లో ఈ కమిటీలు ఎలా పని చేయాలన్నది కూడా ఈ వేదిక ద్వారా దిశానిర్దేశ్యం చేస్తామన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరగాలని శ్రేణులకు సూచించారు.

**ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యునిగా నియమింపబడిన భూమే వెంకటనారాయణ ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. క్యాంప్ కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి తనకు పదవి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త... ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ధవళేశ్వరంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.15 కోట్లతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు : ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ధవళేశ్వరం ఎంఎస్ఎంఈ పార్కు ప్రాంగణంలో మంగళవారం ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రధాన అతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... "ఈ ప్రాంతంలో ఇప్పటికే 12 పరిశ్రమలు విజయవంతంగా పనిచేస్తున్నాయి. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో ఆయన స్ఫూర్తితో ఇక్కడ విజ్ఞాన కేంద్రం ఏర్పడిందన్నారు. యువతకు 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ యువతకు నైపుణ్యం పెంచే విధంగా గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. పేదవాడు కూడా ఆలోచన చేస్తే పారిశ్రామికవేత్తగా ఎదగవచ్చు అనే విధంగా నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారు చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో మానవ వనరుల అభివృద్ధికి, యువతకు నైపుణ్యం పెంపు దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నవంబర్ 18న నారా లోకేష్ జిల్లాకు రానుండగా, విద్యార్థులు మరియు యువత తమ సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలు తెలియజేసి, ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎఫ్ఎఫ్సీ వివరాలను గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడిస్తూ... మొత్తం రెండు ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ ప్రాజెక్టు ద్వారా 26 యూనిట్లు స్థాపించబడతాయని, మొత్తం నిర్మాణ విస్తీర్ణం 34,444.51 చదరపు అడుగులు కాగా, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.5.15 కోట్లుగా ఉందన్నారు. ఇది సూక్ష్మ మరియు చిన్న స్థాయి యూనిట్లకు 'ప్లగ్ అండ్ ప్లే' సౌకర్యాలను అందించే ఆధునిక పారిశ్రామిక భవనం అవుతుందన్నారు. తయారీ, అసెంబ్లింగ్, సేవా రంగాల యూనిట్లు ఇక్కడ స్థాపించుకోగలవనీ, తద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రూపు దిద్దుకుని మరికొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, ఏపిఐఐసి లిమిటెడ్ జోనల్ మేనేజర్ రమణా రెడ్డి, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, డీఐవో శ్రీవనిధర్ రామన్, ఎంపీపీ (కడియం) వి. ప్రసాద్, ఎంఎస్ఎంఈ చైర్మన్ జార్జీ బాబు, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మచ్చేటి ప్రసాద్, మజ్జి పద్మావతి, పండూరి అప్పారావు, యానాపు యేసు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, పి. అప్పారావు, ఎం. ప్రసాద్, స్థానిక నాయకులు, మరియు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# పార్టీకి ప్రభుత్వానికి సమన్వయకర్తలుగా పనిచేయాలి : ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట (చైతన్యరథం): పేద ప్రజలకు అండగా టీడీపీ పనిచేస్తుందని, కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల బలం టీడీపీకి ఉందని పెద్దాపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వ్యాఖ్యానించారు. మంగళవారం సామర్లకోట టీడీపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండల, పట్టణ పార్టీ కమిటీల సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ... ప్రభుత్వానికి పార్టీకి నడుమ కార్యకర్తల సమన్వయకర్తలా వ్యవహరించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని చినరాజప్ప పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కార్యకర్తల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పెద్దాపురం అబ్జర్వర్ బోళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

- నేషనల్ హైవే అథారిటీస్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అసహనం



దెందులూరు (చైతన్యరథం): జాతీయ రహదారి ప్రమాదాలు నివారించాల్సిన బాధ్యత నేషనల్ హైవే అథారిటీస్ అధికారులపై ఉందని, కానీ వారి నిర్లక్ష్యం కారణంగా నిత్యం రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది మృతి చెందటం బాధాకరమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే అథారిటీస్ అధికారులతో మంగళవారం ఆయన తన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... "జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు హైవే అథారిటీ అధికారులు మరిన్ని చర్యలు చేపట్టాలని, అదే విధంగా జాతీయ రహదారులపై చేసే నిర్మాణాలు ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. గుండుగొలను గరుడ సెంటర్ వద్ద నిర్మించే ఫుట్ ఓవర్ బ్రిడ్జి కేవలం పాదచారులకు మాత్రమే కాకుండా చిన్న తరహా మోటారు వాహనాలు అయిన కార్లు, ఆటోలు కూడా ప్రయాణించేలా నిర్మాణం చేస్తే సమీప గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గతంలో జరిగిన హైవే నిర్మాణ లోపాల వల్ల, ఆనాటి పాలకుల నిర్లక్ష్యం వల్ల దెందులూరు నియోజకవర్గ పరిధిలో అవసరమైన ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, ఎఫ్ ఓ బి లు వంటివి లేకపోవటం ఎంతో మంది మృత్యువాత పడి, వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి అని అన్నారు. అటువంటి దుర్ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా దెందులూరు మండలం సత్యనారాయణపురం వద్ద ఉన్న లెవెల్ సమస్యను పరిష్కరిస్తూ సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు రోడ్లపై ఏర్పడుతున్న గుంతలను పూడుస్తూ ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, హైవేపై ఉన్న మొక్కల సంఖ్యను మరింతగా పెంచి హైవే నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీస్ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్, రెసిడెన్షియల్ ఇంజనీర్ నాగేశ్వరరావు కాంట్రాక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ సహా పలువురు హైవే అథారిటీ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు..

# ఢిల్లీ పేలుళ్ల ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి... దోషులకు శిక్ష తప్పదని హెచ్చరిక



ఏలూరు (చైతన్యరథం): ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. ఢిల్లీ పేలుడు ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఉగ్రవాదులైనా, మరెవరైనా సరే శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలెవరూ భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం కోసం ఎంతవరకైనా వెళ్లి పోరాడతామని ప్రధాని మోదీ ఇప్పటికే చెప్పారని, కారు బాంబు పేలుళ్ల కారకులకోసం భద్రతా దళాలు గాలిస్తున్నాయని, త్వరలోనే నేరస్థులను పట్టుకోవడం జరుగుతుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో వెల్లడించారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటకట్టు... ఐదుగురి అరెస్టు

- భీమవరం దొంగలను హైదరాబాద్‌లో పట్టుకున్న పోలీసులు



ఏలూరు (చైతన్యరథం): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నిందితులు హైదరాబాద్ వెళ్లి వరుస దొంగతనాలతో బీభత్సం సృష్టించారు. చివరకు దొంగల ముఠాలో ఒకరు ధరించిన చెప్పుల ఆధారంతో పోలీసులు అంతర్రాష్ట్ర ముఠా ఆట కట్టించారు. భీమవరం ప్రాంతానికి చెందిన జె.తరుణ్‌కుమార్ రాజు (21), డి.ఎలెయ్‌రాజు(22), ఎం.మావుళ్లు (19), జి.లోకేశ్ (19), కె.రాజులను అరెస్ట్ చేశారు. బాలికను జువెనైల్ గృహానికి తరలించారు. ఐఎస్ సదన్ ఠాణాలో సౌత్ ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు, సౌత్ ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ కె.శ్రీకాంత్, ఏసీపీ సంతోష్, ఇన్‌స్పెక్టర్లు సైదాబాబు, నాగరాజుతో కలిసి ఇన్‌ఛార్జి డీసీపీ స్నేహమెహ్రా మీడియాకు వివరాలు వెల్లడించారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారంతా... భీమవరం చిన్నపేటకు చెందిన స్నేహితులు. బాల్యంలోనే చెడు అలవాట్లతో దొంగతనం బాట పట్టారు. ప్రధాన నిందితుడు తరుణ్‌కుమార్‌పై 41, ఎలెయారాజుపై 30 కేసులు ఉన్నాయి. ముఠాగా ఏర్పడి ఉభయ గోదావరి జిల్లాల్లో వందల సంఖ్యలో దొంగతనాలకు పాల్పడ్డారు. కొట్టేసిన సొమ్మును లోకేశ్, బాలికకు అప్పగించే వారు. ఈ ఏడాది మేలో అరెస్టయి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అక్టోబరులో బెయిల్‌పై బయటకు వచ్చారు. ఉభయ జిల్లాల్లో దొంగతనాలు చేస్తే పోలీసులు తేలికగా గుర్తిస్తున్నారని భావించిన వీరు హైదరాబాద్‌కు మకాం మార్చారు.

**కొట్టేసిన బైక్‌లతో చోరీలు:** ఈ నెల 4న ఐదుగురు నిందితులు, బాలిక బస్సులో హైదరాబాద్ బయలుదేరారు. మార్గమధ్యలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఠాణా పరిధిలో ప్రధాన నిందితుడు, బాలిక కలిసి బైక్ చోరీ చేశారు. వీరంతా మరుసటి రోజు(5వ తేదీన) ఉదయం నాదర్‌గుల్‌లోని కమ్మగూడ చేరుకున్నారు. అక్కడే ఒక ఇంట్లో గది అద్దెకు తీసుకున్నారు. అదేరోజు హయత్‌నగర్ సమీపంలో మరో బైక్ చోరీ చేశారు. రెండు బైక్‌లపై ఆరుగురు సభ్యులు బయలు దేరారు. అనువుగా ఉన్న దేవాలయాలు, దుకాణాలు, గృహాలను ఏదీ వదలకుండా వరుసగా 12 చోట్ల చోరీలు చేశారు.

**వింతగా పాదరక్షలు:** వరుస దొంగతనాలతో సౌత్ ఈస్ట్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అప్రమత్తమయ్యారు. వేలిముద్రలు, సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించినా చోరుల ఆనవాళ్లను గుర్తించలేక పోయారు. ఐఎస్ సదన్ పరిసరాల్లో నమోదైన సీసీ టీవీ ఫుటేజ్‌లో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు ధరించిన బూట్లు, చెప్పులు వింతగా కనిపించాయి. వాటి ఆధారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు చంపాపేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. సీసీ టీవీ ఫుటేజ్‌లో చూసిన చెప్పులు ధరించిన యువకుడు బైక్‌పై వస్తున్నట్టు గమనించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో 3 దేవాలయాలు, 6 దుకాణాలు, 3 నివాసాల్లో చోరీ చేసినట్టు అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రూ.17,104 నగదు, 4 ఫోన్లు, ఐరన్‌రాడ్, స్క్రూడ్రైవర్, స్పానర్, బ్యాక్‌ప్యాక్ స్వాధీనం చేసుకున్నారు.

# నందికొట్కూరులో ప్రమాణస్వీకారోత్సవం

నందికొట్కూరు నియోజకవర్గ బూత్, గ్రామ, మండల, యూనిట్, క్లస్టర్, కమిటీలకు సంబంధించిన పదవులు పొందిన వారితో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# పురాతన చెరువులను అత్యాధునికంగా తీర్చిదిద్దుతాం

● కూటమి కలయికలో అభివృద్ధి అద్భుతమన్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

● వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్‌షెడ్ పథకం కింద రూ.1.20 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు పరిశీలన



గుంటూరు (చైతన్యరథం): ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఆ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్‌షెడ్ పథకం కింద రూ. 1.20 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత శివరాజ్‌సింగ్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్, కందుల దుర్గేశ్ పూజలు చేశారు. అనంతరం పైలాన్‌ను కేంద్రమంత్రులు ఆవిష్కరించారు. ఆ తర్వాత అక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శివరాజ్‌సింగ్ మాట్లాడారు. వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక నాకు చాలా సంతోషం వేసిందని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఈ పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారు. దీని ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. పశువులకు తాగునీరు లభిస్తుంది. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చని చౌహాన్ పేర్కొన్నారు. ఇక్కడ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని పంచుతాయని వివరించారు. తక్కువ ఖర్చుతో ఇన్ని సౌకర్యాలు కల్పించిన పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులకు శివరాజ్‌సింగ్ చౌహాన్ అభినందనలు తెలియజేశారు. కేంద్రమంత్రి హోదా కంటే ప్రజలకు సేవ చేయడం కోసమే ఇక్కడికి వచ్చానని ఆయన తెలిపారు. ప్రజా సేవ దైవ పూజగా భావిస్తానని మంత్రి అన్నారు. మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అంటారు. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే అని చమత్కరించారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తామని మాటిస్తున్నానని ఈ సందర్భంగా శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు.

**కోనసీమ జిల్లాలో కేంద్ర బృందం:** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని మొంథా తుపాను కారణంగా పాడైన పంట పలాలను కేంద్ర బృందం పరిశీలించింది. ఆలమూరు మండలం పెనికూరు గ్రామంలో వరి పంట పొలాలను, కొత్తపేట మండలంలోని ఉద్యానవన పంటలను కేంద్ర బృందం సభ్యులు పాసుమీ బసు, కె. పొన్ను స్వామి నేతృత్వంలో సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను పంటనష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహేశ్? కుమార్ తుపాను వలన పాడైపోయిన పంట నష్ట వివరాలు, విద్యుత్ స్తంభాలు, రహదారుల వివరాలను సభ్యులకు సమగ్రంగా వివరించారు.



## విద్యార్థిని లక్ష్మి నరసమ్మ మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, భద్రుపాలెం గ్రామంలో 7వ తరగతి విద్యార్థిని లక్ష్మి నరసమ్మ (12) ప్రమాదవశాత్తూ కాలవలో పడి మరణించింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం భద్రుపాలెం గ్రామం మృతురాలి నివాసానికి వెళ్లి, లక్ష్మి నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాలిక తల్లిదండ్రులను పరామర్శించి, వారిని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

## మొంథా యోధా అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే మండలి



అవనిగడ్డ (చైతన్యరథం): మొంథా తుపానులో అవనిగడ్డ నియోజకవర్గంలో పశు సంవర్ధక శాఖ యంత్రాంగం చేసిన సేవలు అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డలో ఎమ్మెల్యే కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మొంథా తుపానులో ఉత్తమ సేవలు అందించిన పశు వైద్యులు, సిబ్బందిని సత్కరించి.. మొంథా యోధా అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్. సీహెచ్. నరసింహులు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్. నాగభూషణరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.సాంబశివరావు, వైద్యులు పాల్గొన్నారు.

## అతివేగం పల్టీలు కొట్టిన కారు... నలుగురు యువకుల మృతి



కంకిపాడు (చైతన్యరథం): కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపు తప్పి జాతీయరహదారి పైనుంచి సర్వీసు రోడ్డులోకి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడ, కుందేరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలవడంతో ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకొని, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముస్లిం మైనారిటీ నాయకులు మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడు మాత్రమే కాకుండా, భారతదేశపు మొదటి విద్యా మంత్రిగా దేశ విద్యా రంగానికి బాటలు వేసిన మహానుభావుడు. విద్యే సాంఘిక సమానత్వానికి మూలం అని విశ్వసించి, తన జీవితాన్ని దాని కోసం అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధికారంలో ఉన్నప్పుడు కూడా భారతరత్న అవార్డును వినయంగా తిరస్కరించడం ఆయన వినమ్రతకు నిదర్శనమని, ఆయన హిందూ –ముస్లిం ఐక్యతకు కృషి చేసి 'భారత ఐక్యత'కు పునాది వేశారన్నారు. మైనారిటీ సోదర, సోదరీమణులు, యువత విద్యారంగంలో ముందుకు సాగాలని, సమాజ ఐక్యత కోసం అబ్దుల్ కలాం ఆజాద్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఉచిత ఇంటిస్థలం

● పట్టణంలో నివాసయోగ్యం లేని పేదల్లో 199 మందికి రేపు ఇళ్ల మంజూరు

● టిడ్కో గృహాల్లో నివాసముండని వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, త్వరలోనే అర్హులైన కొత్తవారికి కేటాయిస్తాం : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): పేద, మధ్యతరగతి వర్గాల చిరకాల వాంఛ అయిన సొంతింటి కలను నిజం చేయాలన్న దృఢ సంకల్పంతో కూటమిప్రభుత్వం ఉందని, త్వరలోనే పట్టణాలు, గ్రామాల్లో ఇంటిస్థలం లేనివారిలో అర్హుల్ని గుర్తించి ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. తమ సమస్యలు, ఇబ్బందులు తెలియచేస్తూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి. వాటి పరిష్కారంలో భాగంగా అధికారయంత్రాంగంతో మాట్లాడి, ప్రజలకు త్వరగా న్యాయం చేయాలని సూచించారు. పట్టణంలో నివాసముండే ఇళ్లులేని 199 పేద కుటుంబాలకు బుధవారం ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. తమకు ఇంటి స్థలాలు కావాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ కుటుంబీకులకు వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ సాయం అందించాలని కోరుతూ పలువురు ప్రత్తిపాటికి అర్జీలు అందించారు. వారి విజ్ఞప్తులు పరిశీలించిన ఎమ్మెల్యే, తప్పక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ అర్జీలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

అర్జీలు ఇచ్చినవారిని ఉద్దేశించి మాట్లాడిన ప్రత్తిపాటి.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాసముండే ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి సొంతిల్లు అందించాలన్న దృఢసంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం ఉందని, ఇంటి నిర్మాణానికి జాగా లేని వారికి త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామాల్లోని వారికి 3 సెంట్లు, పట్టణాల్లోని వారికి 2 సెంట్ల స్థలం మంజూరు దిశగా ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా అమలుచేసిన జగనన్న కాలనీలు, సెంటు పట్టాల పంపిణీలో అవకతవకల్ని సరిచేసి, అర్హులకు న్యాయం చేస్తుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండకుండా నిరుపయోగంగా ఉంచడంపై స్పందించిన ప్రత్తిపాటి.. ఇళ్లు పొంది వాటిని సద్వినియోగం చేసుకోని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. లబ్ధిదారులు తమకు అప్పగించిన ఇళ్లలో నివాసం లేకుంటే. వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, వాటిని అర్హులైన ఇతరులకు కేటాయించనున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సంక్షేమాభివృద్ధికి సీఎం కృషి

**●చీరాలలో ఎంఎస్ఎంఈ పార్కుకు ఎమ్మెల్యే కొండయ్య భూమి పూజ**



చీరాల (చైతన్యరథం): చేనేతల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గంలోని వేటపాలెం మండలం నాయినిపల్లిలో రూ.8.5 కోట్ల వ్యయంతో 23 ఎకరాలలో నిర్మించనున్న ఎంఎస్ఎంఈ చేనేత హ్యాండ్లూమ్స్ పార్క్ పనులను ప్రకాశం జిల్లా కనిగిరి పిసిపల్లి నుండి సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య చేనేతలతో కలిసి స్థానికంగా భూమి పూజ చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో చేనేతలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో నేతన్నలు అడిగిన చేనేత పార్క్ నిర్మాణం పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. చీరాల చేనేతల చిరకాల కళగా ఉన్న చేనేత పార్క్ నిర్మాణం జరుగుతుండటం పట్ల నేతన్నలు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఆర్డిఓ చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, బుచ్చేశ్వరరావు కూటమి నాయకులు, అధికారులు, చేనేతలు పాల్గొన్నారు.

# నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం... ముగ్గురు మృతి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. చేపల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి.. మినీ వ్యాను, 3 బైక్ లతో పాటు ఓ చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చెన్నై నుంచి విజయవాడవైపు వెళ్తున్న కంటైనర్ లారీ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులను నజీమ్ మొహిద్దీన్ (67), షేక్ ముజాహిద్ అలీ (36), వి. సురేశ్ (36)గా గుర్తించారు. వీళ్లంతా నెల్లూరు రూరల్లోని సిరి గార్డెనుకు చెందినవారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు రహదారిపై వాహనాలను తొలగించి.. రాకపోకలను పునరుద్ధరించారు. జిల్లా ఎస్పీ అజిత్ సంఘటన స్థలిని పరిశీలించారు. లారీ ముందు భాగం చెట్టుకు తగలడంతో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు నిజమైన వరం

వెంకటగిరి (చైతన్యరథం): రోజూ రోజూ పెరుగుతున్న ఆరోగ్య ఖర్చులు, ఆసుపత్రుల దరిదాపుల్లోకే వెళ్లినా జేబులు ఖాళీ అయ్యే దుస్థితి. ఎదల ఇంట్లో ఈ కష్టాలు కొత్తవేమీ కావు. అలాంటి కుటుంబాలకు అండగా నిలుస్తున్న పథకం ముఖ్యమంత్రి సహాయనిధి అని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 58 మంది లబ్ధిదారులకు రూ.34,30,660లను లబ్ధిదారులకు చెక్కులు రూపంలో అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పేద కుటుంబంలో జ్వరం వచ్చినా టెన్షన్, పరీక్షలు చేసినా ఖర్చు భయం. ఆరోగ్య సమస్యలు ఎక్కడి నుండి వచ్చి ఎప్పుడు తలెత్తుతాయో చెప్పలేని పరిస్థితి.




దానికితోడు ఆసుపత్రి ఖర్చులు పేదలు భరించలేని విధంగా తయారయ్యాయి అలాంటి సమయాల్లో ఈ నిధి ఆ కుటుంబాలకు నిజమైన భరోసా అందిస్తుందని రామకృష్ణ చెప్పారు. అర్హుల ఎంపికలో పారదర్శకత సీఎం సహాయనిధికి దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక, నిధుల విడుదల మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

# ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో అట్టహాసంగా టీడీపీ రథసారదుల ప్రమాణస్వీకారం

**●పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ పదవుల ద్వారా గుర్తింపు: ఎమ్మెల్యే కాకర్ల సురేష్**




వింజమూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు సూచనల మేరకు పండుగ వాతావరణంలో తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో మంగళవారం మండలం, క్లస్టర్, యూనిట్ కమిటీలు అధ్యక్ష కార్యదర్శులు నియామక ప్రమాణ స్వీకార మహోత్సవము ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి చంచల బాబు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డిలు హాజరయ్యారు. అదేవిధంగా నియోజకవర్గంలోనే 8 మండలాల ముఖ్య నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులని తెలిపారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరు పదవిని అలంకారప్రాయంగా చూడకుండా ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నేటి నుండి మూడు రోజులపాటు మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూతు కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ సానుభూతిపరులు పార్టీ సూచించిన నేతలను అఖండ విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ రథసారదులుగా తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించాలన్నారు.

# నిరంతరం ప్రజల్లో ఉండి... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**●కార్యకర్తలే అధినేతలు... కార్యకర్తలను, నాయకులను ప్రోత్సహించే బాధ్యత నాది... కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**




నెల్లూరు (చైతన్యరథం): నిరంతరం ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కార్యకర్తలే అధినేతలు, కార్యకర్తలను నాయకులను ప్రోత్సహించే బాధ్యత తనదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 18వ డివిజన్ నుంచి 41వ డివిజన్ వరకు వివిధ స్థాయిల్లో పదవులు పొందిన నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకి కష్టకాలంలో కష్టంచేసిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని, ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉందామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100కి 100 శాతం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్‌లో తెలుగుదేశం పార్టీ గెలిచితీరుతుందని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 70మంది అర్హులకు ఇళ్ల మంజూరుపత్రాలు పంపిణీ

**● ఆనందంలో మడకశిర లబ్ధిదారులు... 12న భూమిపూజ కార్యక్రమం**



మడకశిర (చైతన్యరథం): ప్రతిపేదవాడికి ఉండే ఏకైక కల...సొంతిల్లు. ఆ సొంతిల్లు మరి కొన్ని రోజుల్లో తాము పొందబోతున్నారు అనే వార్త తెలియగానే వారి కళ్లల్లో మెరిసే ఆనందం వర్ణనాతీతం. సరిగ్గా మడకశిర శాసనసభ్యులు, టీడీపీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు తమ నియోజకవర్గ ప్రజల కళ్లల్లో అలాంటి ఆనందాన్నే నింపారు. మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని సొంతిల్లు లేని పేదలు 70 మందికి సొంతింటి కలను ఎం.ఎస్.రాజు నిజం చేశారు. పీఎంఏవై 2.%వా% క్రింద 70మందికి ఇళ్లను మంజూరు చేస్తూ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. ఈనెల 12న సదరు ఇళ్లకు భూమిపూజ నిర్వహించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ కలను సాకారం చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# గోళ్లవారిపల్లె బాధిత కుటుంబానికి అండగా ఎంపీ విపిఆర్

**●5 లక్షల చెక్కు అందజేసిన విపిఆర్ సిబ్బంది**

**●కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉంటానని నాడు హామీ**

**●ఇచ్చిన మాట మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా**



నెల్లూరు (చైతన్యరథం): కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక భరోసా అందించారు. బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేశారు. ఈ మేరకు విపిఆర్ సిబ్బంది శంకర్, రమేష్ తదితరులు రమేష్ కుటుంబాన్ని కలిసి చెక్కును అందించారు. ఇటీవల ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించే సమయంలో తన తరఫున 5 లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు మంగళవారం మృతుడు రమేష్ తండ్రి మాలకొండయ్య, తల్లి సుశీలకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మనోధైర్యం అందించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటారని వారు తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా తప్పకుండా సహాయం చేసేందుకు ముందుంటామని వెల్లడించారు. బాధిత కుటుంబ సభ్యులు కొండా మహేశ్వర రావు మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు తమ కుటుంబానికి అండగా నిలబడిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి మద్దతు ఎప్పుడు ఇలాగే ఉండాలని వారు కోరారు.

# ఎన్ఐఏకు ఢిల్లీ పేలుళ్ల కేసు

- ఉగ్రమూకలను వదిలిపెట్టబోమన్న మోదీ
- అమిత్‌షా అత్యున్నత భద్రతా సమావేశం
- త్వరలో దాడి పూర్తి వివరాలు: రాజ్‌నాథ్
- మృతుల కుటుంబాలకు ఢిల్లీ సీఎం పరిహారం
- సీసీ ఫుటేజ్‌లో ఆత్మాహుతి సూత్రధారి



న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటు చేసుకున్న భారీ పేలుడు ఘటనపై దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు కేంద్ర హోంశాఖ అప్పగించింది. దీంతో ఎన్ఐఏ వెంటనే రంగంలోకి దిగింది. ఘటనా స్థలికి చేరుకుని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపులు, సాక్ష్యాల సేకరణ, స్థానిక అధికారుల సమన్వయంతో అనుమానితుల కదలికలు, ఘటన వెనుక కుట్రను కనిపెట్టే చర్యలు చేపట్టింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయిన దరిమిలా ఇది ఉగ్రవాద చర్యగా కేంద్రం అనుమానిస్తుండటంతో ఎన్ఐఏకు దర్యాప్తు బాధ్యతను కేంద్రం అప్పగించింది.

**ఉగ్రమూకలను వదిలిపెట్టం: మోదీ**

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

**అమిత్‌షా అత్యున్నత భద్రతా సమావేశం**

భారీ పేలుడు నేపథ్యంలో ఢిల్లీతో సహా దేశ వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మంగళవారం తన నివాసంలో రెండోసారి అత్యున్నత భద్రతా స్థాయి సమావేశం నిర్వహించారు. కారకులైన ప్రతిఒక్కరినీ వేటాడతామని హెచ్చరించారు.

**త్వరలో దాడి పూర్తి వివరాలు: రాజ్‌నాథ్‌సింగ్**

దిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని.. త్వరలో ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దాడికి కారణమైనవారిని వదిలిపెట్టమని.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

**మృతులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా**

న్యూఢిల్లీ: ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి రేఖాగుప్తా రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఎర్రకోట సమీపంలోని జరిగిన పేలుళ్ల ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమాదంలో శాశ్వత వైకల్యం పొందిన బాధితులకు ముఖ్యమంత్రి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.2 లక్షల సాయం అందిస్తామని చెప్పారు. పేలుడులో గాయపడి లోక్‌నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె మంగళవారం పరామర్శించారు.

**నిధులు సమీకరణలో మహిళా డాక్టర్**

ఇక ఫరీదాబాద్ (యూపీ) ఉదంతంలో పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్.. ఉగ్రవాదులకు నిధుల సేకరణలో కీలకంగా వ్యవహరించినట్టు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నారు. ఆమె యూపీ వాసి. ఆత్మాహుతి దాడి చేసిన ఉమర్‌కు ఆమె తెలుసని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో కీలక నిందితుడిగా ఉన్న ముజమ్మిల్‌తో సంబంధం ఉందని కూడా తెలుస్తోంది.

**వైట్ కాలర్ ఉగ్రభూతం**

వైట్ కాలర్ ఉగ్రవాదానికి కేంద్ర నిఘా దర్యాప్తు సంస్థలతో కలిసి జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తంప్రదేశ్ పోలీసులు చెక్ పెట్టారు. 15 రోజుల ఆపరేషన్‌లో జైషే మహ్మద్, అన్సార్ ఘజవత్ ఉల్ హింద్ (ఏజీయూహెచ్) సంస్థలకు చెందిన 8 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు వైద్యులు ఉండటం, వారిలో ఒక మహిళ ఉండటం కలకలం రేపుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో అరెస్టు చేసిన డాక్టర్‌తో కలుపుకుంటే ఈ ఉగ్ర నెట్‌వర్క్‌లో అరెస్టు అయిన వైద్యుల సంఖ్య నాలుగుకు పెరిగింది. అరెస్టయిన వారిలో ఏడుగురు జమ్మూకశ్మీర్‌కు చెందినవారే ఉన్నారు. అరెస్టయిన వైద్యులలో అదీల్ రాథం, ముజమ్మిల్ షకీల్ గనయి, మహిళ, అహ్మద్ సయ్యద్ మొహియుద్దీన్ ఉన్నారు.



నిఠారీ వరుస హత్యల కేసు..

## నిర్దోషిగా సురేందర్ కోలీ

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసులో సుప్రీంకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘటనకు సంబంధించిన పలు కేసుల్లో దోషిగా తేలి మరణశిక్ష ఎదుర్కొంటున్న సురేందర్ కోలీని నిర్దోషిగా తేల్చింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్నాథ్‌తో కూడిన ధర్మాసనం సురేందర్ కోలీని వెంటనే విడుదల చేయాల్సిందిగా అధికారులను ఆదేశించింది. నిఠారీ హత్యల్లో ఒకటైన 15 ఏళ్ల బాలిక హత్య కేసులో సురేందర్ కోలీ ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఈ కేసుపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కేవలం ఒక కత్తి ఆధారంగా అతడిని నిందితుడిగా భావించలేమని పేర్కొంది. ఇప్పటికే 12 కేసుల్లో అతడు నిర్దోషిగా తేలినందువల్ల సురేందర్ కోలీని విడుదల చేయాలని ఆదేశించింది. 2006లో నొయిడాలోని నిఠారీ వద్ద మోనిందర్ సింగ్ పంఢేర్ ఇంటి వెనుక మురుగుకాల్వలో 16 మంది చిన్నారుల అస్థికలు బయటపడటం తీవ్ర కలకలం సృష్టించింది. పండేర్‌తో పాటు అతడి ఇంట్లో సహాయకుడైన కోలీని సీబీఐ అరెస్టు చేసింది.

## ఛత్తీస్‌గఢ్ భారీ ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టుల హతం

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మంగళవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అడవుల్లో భద్రత బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనా స్థలంలో మావోయిస్టు మృతదేహాలు, ఆయుధ సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ జితేంద్రకుమార్ యాదవ్ మీడియాకు వెల్లడించారు. మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్జీ, ఎస్టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్గన్లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు తప్పించుకోగా భారీగా ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.



# కారులో ఆత్మాహుతి బాంబర్..సీసీ ఫుటేజ్ లభ్యం

ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ ముఖ చిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20 కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 12 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు.. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్‌లో అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదు పులోకి తీసుకుని విచారణ చేపట్టింది.

**పేలుడుకు ముందు సీసీ ఫుటేజ్**

ఉమర్ 1989 ఫిబ్రవరి 24న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామాలో జన్మించాడు. ఇతడు ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ మెడికల్ కాలేజీలో వైద్యునిగా పని చేస్తున్నాడు. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో 'వైట్ కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు





బృందం.. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్, ఇంధన ఆయిల్‌ను వినియోగించినట్లుగా తెలుస్తోంది. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు.

**పేలుళ్లను అమలు చేశారిలా..**

ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూర్ సరిహద్దు నుంచి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి. హెచఆర్ 26 సీఈ 7674 నంబర్ ప్లేట్ కలిగిన ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం 3:19 ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత సాయంత్రం 6:30లకు అక్కడి నుంచి బయలుదేరిందని అధికార వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలి వెళ్లలేదని పేర్కొన్నాయి.

# బీహార్‌లో ముగిసిన తుదివిడత పోలింగ్

**రికార్డు స్థాయిలో ఓటింగ్- ఎగ్జిట్ పోల్స్‌లో ఏన్డీయేకే పట్టం- జనసూరజ్ ప్రభావం నిల్**

బీహార్ రెండో విడత ఎన్నికల పోలింగ్ ముగిసింది. రెండో విడతలో భాగంగా 122 స్థానాలకు మంగళవారం పోలింగ్ జరిగింది. దాదాపు 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది మహిళలే కావటం విశేషం. దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 6 గంటల వరకు 68.76 శాతం పోలింగ్ నమోదు అయింది. కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్ నమోదు అయింది. కతిహార్‌లో 75.23 శాతం, పూర్ణిమలో 73.79 శాతం, సుపౌల్‌లో 70.69 శాతం, పూర్వీ చంపారణ్‌లో 69.31 శాతం పోలింగ్ నమోదు అయింది. కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పోలింగ్ శాతం నమోదు అయింది. నవాడలో 57.11 శాతం, రోహ్తాస్‌లో 60.69 శాతం, మధుబణిలో 61.79 శాతం, అర్వాల్‌లో 63.06 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇక, ఎన్నికలు జరిగిన 122 స్థానాల్లో వివిధ ప్రధాన పార్టీల నేతలతో సహా 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కాగాఎన్నికల్లో అధికార పక్షానికి మెజార్టీ మార్క్ 122 కంటే ఎక్కువగా సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. జనసూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ అంతగా ప్రభావం చూపలేకపోయారని సర్వేలు పేర్కొన్నాయి. ఎన్డీయే కూటమి, మహాఘట్‌బంధన్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరోసారి ఎన్డీయే కూటమికి పట్టం కడతారా? మార్పు కోరుకుంటున్నామంటూ మహాఘట్‌బంధన్‌కు విజయం కట్టబెడతారా? అనే అంశంపై దేశవ్యాప్తంగా ఒక విధమైన టెన్షన్ నెలకొంది.



**ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఇలా..**

- పీపుల్ పల్స్: ఎన్డీయే 133-159, మహాఘట్‌బంధన్ 75-101, జనసూరజ్ 0-5, ఇతరులు 2-8
- దైనిక్ భాస్కర్: ఎన్డీయే 145-160, మహాఘట్‌బంధన్ 73 -91, జనసూరజ్ 0, ఇతరులు 0
- మ్యాట్రిజ్: ఎన్డీయే 147-167, మహాఘట్‌బంధన్ 70-90, జనసూరజ్ 0, ఇతరులు 2-8
- పీపుల్స్ ఇన్‌సైట్: ఎన్డీయే 133-148, మహాఘట్‌బంధన్ 87-102, జనసూరజ్ 0, ఇతరులు 3-6



# పాక్‌లో ఆత్మాహుతి దాడి

**12మంది మృతి, 20మందికి గాయాలు - మృతుల్లో అధికశాతం కోర్టు సిబ్బందే..**

పాకిస్థాన్‌లో మంగళవారం అత్మాహుతి దాడి చోటుచేసుకుంది. ఘటనలో 12మంది మరణించగా, సుమారు 20మంది గాయపడ్డారు. ఇస్లామాబాద్ జిల్లా కోర్టు సమీపంలో పార్క్ చేసిన కారులో పేలుడు సంభవించినట్టు అధికారులు పేర్కొన్నారు. కారులో గ్యాస్ సిలిండర్‌ను అమర్చి పేల్చివేసినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.

ఇస్లామాబాద్ జిల్లా కోర్టు ప్రవేశద్వారానికి సమీపంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో పేలుడు సంభవించినట్టు తెలుస్తోంది. పేలుడు తీవ్రతకు పలు వాహనాలు దెబ్బతిన్నట్టు అధికారులు పేర్కొన్నారు. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువమంది న్యాయవాదులు, కోర్టులో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నట్టు వెల్లడించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాంబు దాడి జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించనట్టు స్థానిక అధికారులు పేర్కొన్నారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని తనిఖీలు చేపట్టాయి. దాడికి సంబంధించి బాధ్యత వహిస్తూ ఏ ఉగ్ర సంస్థ ఇంతవరకు ప్రకటన చేయలేదు.

# భారత్‌కు పుతిన్!

**డిసెంబర్ పర్యటనపై క్రెమ్లిన్ ముమ్మర ఏర్పాట్లు**



రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి క్రెమ్లిన్ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించాలని నిర్ణయించుకున్నట్టు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు వేగంగా పూర్తిచేస్తున్నట్టు వెల్లడించారు. పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు దేశాల మధ్య కార్మికుల మార్పిడి ఒప్పందం జరగనున్నట్టు పలు మీడియాల్లో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిగురించి ప్రశ్నించగా.. కుదుర్చుకోవాలనుకున్న ఒప్పందాల గురించి త్వరలోనే వెల్లడిస్తామన్నారు. విస్తరిస్తున్న రష్యా ఆర్థికవ్యవస్థకు భవన నిర్మాణం, జౌళి, ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడింది. ఈ క్రమంలో 70వేలమందికి పైగా భారతీయ కార్మికులు, నిపుణులకు రష్యాలో ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. ఈమేరకు రెండు దేశాల మధ్య ఒప్పందం కుదరనున్నట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండుసార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్ బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యాలోని కజన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్–మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించడం తెలిసిందే.

# ‘నా కూతురు బంగారం’

**బిగ్ టికెట్‌లో గోల్డ్ గెలుచుకున్న స్టోర్ మేనేజర్**



కూతురి రూపంలో ఓ వ్యక్తిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో భారత సంతతికి చెందిన వ్యక్తి 250 గ్రాముల 24 క్యారెట్ల బంగారాన్ని గెలుచుకున్నాడు. ఇదే వ్యక్తి అంతకుముందు... ఒక్క అంకె తేడాతో 15 మిలియన్ దిరమ్‌ల జాక్‌పాట్‌ను మిస్ అయ్యారు. స్టోర్ మేనేజర్‌గా పని చేస్తున్న మంజునాథ్ హరోహళ్లి బెంగళూరుకు చెందిన వ్యక్తి. గత రెండు దశాబ్దాలుగా భార్యా, ఇద్దరు పిల్లలతో దుబాయ్‌లో నివసిస్తున్నారు. స్నేహితుల సూచన మేరకు దాదాపు ఏడేళ్లనుంచీ బిగ్ టికెట్ ఎంట్రీలను కొనుగోలు చేస్తూ వచ్చారు. అయినా, అతడిని అదృష్టం వరించలేదు. ఒకసారి ఒక్క సంఖ్య తేడాతో 15 మిలియన్ దిరమ్ల జాక్పాట్‌ను మిస్ చేసుకున్నారు. అయినా... ఎక్కడా నిరాశపడలేదు. ఈ క్రమంలోనే తన కూతురితో ఓ టికెట్‌ను కొనుగోలు చేయించారు. దీంతో అతడిని అదృష్టం వరించింది. పావుకిలో 24 క్యారెట్ల బంగారాన్ని గెలుపొందారు. దీనిపై మంజునాథ్ మాట్లాడుతూ.. ‘ఇది నేను నమ్మలేకపోతున్నాను. మా కుటుంబం మొత్తం చాలా సంతోషంగా ఉంది. నా కూతురి కోసం బహుమతి తీసుకుంటాను. ఆమె నా అదృష్టం’ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం ఇంతటితో ఆపనన్నారు. మరిన్ని బిగ్ టికెట్ డ్రాల్లో పాల్గొంటానని వెల్లడించారు.

# చెప్పేదొకటి.. చేసేదొకటి!

**ఫారిన్ స్టూడెంట్స్‌ని వద్దనుకోవడం లేదన్న ట్రంప్ - సోషల్ మీడియా వెట్టింగ్ రూల్స్‌తో వీసాలకు బ్రేకులు**



విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. వారు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. దీనివల్ల దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. “ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలనుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనమవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను” అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చేవారిని సగానికి తగ్గిస్తే.. అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందన్నారు. అయితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే.. విదేశాలనుంచి వచ్చేవారు రెట్టింపుకంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలావుంటే –ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రస్తుతం మాట్లాడిన మాటలకు ఎలాంటి పొంతన లేదు. సోషల్ మీడియా వెట్టింగ్ సహా పలు కఠిన విధానాలతో ఎందరో విదేశీ విద్యార్థుల అమెరికా కలను గందరగోళంలో పడేస్తున్నారు. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అన్నది అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని తమకున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అధికారులు నిశితంగా తనిఖీ చేస్తారు. దానినే ‘సోషల్ మీడియా వెట్టింగ్’ అంటారు. ఈ ఏడాది మే చివరివారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. తర్వాత కొన్నివారాలకు సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అప్పాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది.

# బీబీసీకి.. బిలియన్ డాలర్స్ సవాల్

**- పరువుతీసినందుకు పరిహారం చెల్లించాలని లేఖ**

**- సవరణ డాక్యుమెంటరీనీ ఉపసంహరించాలని డిమాండ్**





అమెరికాలోని క్యాపిటల్ హిల్స్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంతో బీబీసీ చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకుగాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బీబీసీకి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బీబీసీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ వార్తలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైరల్‌గా మారాయన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి.. ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్టు తెలిపారు. ట్రంప్ న్యాయబృందం నుంచి వచ్చిన లేఖను సమీక్షిస్తున్నట్టు బీబీసీ పేర్కొంది. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను మార్చినందుకు ఇప్పటికే బహిరంగంగా క్షమాపణలు చెప్పింది. 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్స్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంటపాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బీబీసీ తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసింది. అందులో ఒక భాగంలో ‘క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతోపాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం’ అన్నట్లుగా ఉంది. కానీ కత్తిరించిన భాగంలో శాంతియుతంగా ఆందోళనకారులు పోరాడాలని చెప్పినట్టుగా ఉంది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అటు ట్రంప్ రాజకీయంగా ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ నిధులతో నడిచే బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది.

# ఇక సాధారణ స్థితికి ప్రభుత్వం

**- షట్‌డౌన్ ముగింపు దశపై అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**



అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతోన్న షట్‌డౌన్ ముగింపు దశకు చేరుకుంది. ఈ షట్ డౌన్‌ను ముగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానానికి సెనెట్ ఆమోదం తెలిపింది. తీర్మానాన్ని ప్రతినిధుల సభకు పంపారు. ఈ పరిణామాలపై అధ్యక్షుడు. డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అతి త్వరలో తమ ప్రభుత్వ కార్యకలాపాలు సాధారణస్థితిలోకి వస్తాయని వెల్లడించారు.. సోమవారం రాత్రి సెనెట్ నిధుల వినియోగానికి సంబంధించిన తీర్మానంపై ఓటు వేసింది. దీనికి రిపబ్లికన్లు, కొందరు డెమోక్రాట్లు ఓటు వేశారు. అయితే లక్షలాది అమెరికన్లకు బీమా సేవలు అందించే అఫర్డబుల్ కేర్ చట్టం సబ్సిడీ పొడిగించాలని డెమోక్రాట్లు డిమాండ్ చేశారు. అయితే దీనిపై ఎలాంటి హామీ లభించలేదు. ప్రస్తుతం ప్రతినిధుల సభలో బిల్లుకు బుధవారం ఆమోదం లభించవచ్చని తెలుస్తోంది. దీంతో సుదీర్ఘ షట్‌డౌన్‌కు ముగింపు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత నెల 1న వార్షిక నిధుల బిల్లుకు సెనెట్ ఆమోదం తెలపకపోవడంతో ఈ షట్‌డౌన్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ సేవలు నిలిచిపోయాయి. ఫెడరల్ ఉద్యోగులకు వేతనాలు ఆగిపోయాయి. సంక్షేమ పథకాలకు నిధులు కరవయ్యాయి. విమానయానం సహా పలురంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రభుత్వ శాఖలు, సంక్షేమ పథకాలకు నిధులను విడుదల చేసే బిల్లుకు 60మంది, వ్యతిరేకంగా 40మంది ఓటేశారు. 8మంది విపక్ష డెమోక్రాట్ సభ్యులు కూడా బిల్లుకు మద్దతు పలికారు.

# దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు శ్రేయస్ దూరం




దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది.. ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డ శ్రేయస్ అయ్యర్.. పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరింత సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. పక్కటెముకల గాయం నుంచి అయ్యర్ క్రమంగా కోలుకుంటున్నాడు. అయితే అయ్యర్‌కు వైద్యులు దాదాపు ఐదు వారాల పాటు విశ్రాంతి అవసరమని సూచించారు. దీంతో ఇతడిని సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో ఆడించి రిస్క్ తీసుకోదదని బీసీసీఐ భావిస్తోంది. అయ్యర్ విషయంలో బోర్డు, సెలక్షన్ కమిటీ ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవోదని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా దక్షిణాఫ్రికా-భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది.

ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో ఒక క్యాచ్‌ను అందుకునే క్రమంలో కిందపడ్డ అయ్యర్ పక్కటెముకలకు బంతి బలంగా తాకింది. దీంతో ప్లీహానికి తీవ్ర గాయమైంది. ఆ తర్వాత అంతర్గతంగా రక్తస్రావం జరిగినట్లు పరీక్షల్లో తేలింది. దీంతో అతడిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉంచి చికిత్స అందించారు. దాదాపు నాలుగు రోజుల తర్వాత శ్రేయస్ అయ్యర్ అస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు.

# తుదిజట్టులో ధ్రువ్‌జురెల్ ఉండాలి




యువ క్రికెటర్ ధ్రువ్‌జురెల్‌పై టీమ్ ఇండియా దిగ్గజం సౌరభ్ గంగూలీ ప్రశంసలు కురిపించాడు. ప్రస్తుతం అతడు అద్భుతమైన ఫామ్లో ఉన్నాడని గంగూలీ అన్నాడు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉంది. ఇందులో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ నెల 14న మొదటి టెస్ట్ మొదలవుతుంది. ఈ మ్యాచ్‌కు ముందు ధ్రువ్ జురెల్ అద్భుతమైన ఫామ్లోకి వచ్చాడు. దక్షిణాఫ్రికా ఏతో, భారత్ ఏ తలపడిన రెండో అనధికారిక టెస్ట్‌మ్యాచ్‌లో తడు సత్తా చాటాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ (132, 127) సెంచరీలు సాధించాడు.

అంతకుముందు వెస్టిండీస్ తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో తన తొలి సెంచరీని (125) నమోదు చేశాడు. మామూలుగా ధ్రువ్ జురెల్‌ను వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌కు బ్యాకప్‌గా సెలెక్టర్లు ఎంపిక చేస్తారు. కానీ సౌరభ్ గంగూలీ మాత్రం పంత్‌తో పాటు, జురెల్‌కు కూడా తుది జట్టులో అవకాశం కల్పించాలని సూచిస్తున్నాడు. అలాగే అతన్ని మూడో స్థానంలో ఆడించాలంటున్నాడు. ధ్రువ్ జురెల్ అద్భుతంగా ఆడుతున్నాడు. రిషబ్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో నాకు తెలియదు. శుభ్‌మన్ గిల్ నాలుగో, రిషబ్ పంత్ ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తారు. కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా కూడా ఉన్నారు. జట్టులో జురెల్ స్థానం గురించి నాకు తెలియదు. వారు ఫామ్లో ఉన్న జురెల్‌ను మూడో స్థానంలో ఆడిస్తారో లేదా.. సాయి సుదర్శన్‌కే అవకాశమిస్తారో చూడాలని సౌరభ్ గంగూలీ అన్నాడు. అలాగే దక్షిణాఫ్రికా, టీమ్ ఇండియా పోరు గురించి తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. దక్షిణాఫ్రికా జట్టు పాకిస్తాన్‌లో చక్కగా ఆడింది. కానీ స్వదేశంలో భారత్‌తో తలపడాలంటే అంత తేలిక కాదు. వారు టీమ్ ఇండియాతో పోటీపడాలంటే చాలా చెమటోడ్చాల్సి వస్తుందని సౌరభ్ గంగూలీ విశ్లేషించాడు.

దక్షిణాఫ్రికాతో టెస్టులకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ రెడ్డి, సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్

# చరిత్ర సృష్టించిన జమ్ము,కశ్మీర్ జట్టు

### రంజీ ట్రోఫీలో తొలిసారి ఢిల్లీపై గెలుపు





రంజీ ట్రోఫీలో జమ్మూ, కశ్మీర్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తొలిసారిగా ఢిల్లీని ఓడించింది. ఈ టోర్నీ చరిత్రలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు 43 సార్లు తలపడగా జమ్మూ తొలిసారి గెలుపొందటం విశేషం. ఏడు సార్లు ఛాంపియన్ అయిన ఢిల్లీని వారి సొంత మైదానంలో (ఢిల్లీ, అరుణ్ జైట్లీ స్టేడియం) జమ్మూ, కశ్మీర్ జట్టు ఓడించింది. యువకులు, అనుభవజ్ఞులతో కూడిన ప్రస్తుత జమ్మూ జట్టు ఆ ప్రాంత క్రికెట్ అభిమానుల దశాబ్దాల కలను నెరవేర్చింది. ఢిల్లీ లాంటి అగ్రశ్రేణి జట్టును, వారి సొంత మైదానంలో ఓడించడమంటే ఆషామాషీ విషయం కాదు. ఈ గెలుపుతో ప్రస్తుత జమ్మూ జట్టు వారి ప్రాంత యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

179 పరుగుల లక్ష్య ఛేదనలో కమ్రాన్ ఇక్బాల్ చారిత్రక శతకం (133 నాటౌట్) సాధించి జమ్మూ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన జమ్మూ.. ఢిల్లీ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలు చేసి 211 పరుగులకే కుప్పకూల్చింది. సంచలన పేసర్ ఆకిబ్ నబీ 5 వికెట్ల ప్రదర్శనతో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. వన్షాజ్ శర్మ, ఆబిద్ ముస్తాక్ చెరో 2 వికెట్లు తీసి ఢిల్లీ పతనంలో తమవంతు పాత్ర పోషించారు. అనంతరం బరిలోకి దిగిన జమ్మూ.. కెప్టెన్ పరాస్ డోగ్రా (106) సెంచరీతో కదంతొక్కడంతో 310 పరుగులు చేసింది. అబ్దుల్ సమద్ (85), కన్హయ్య (47) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో సిమర్ జీత్ 6 వికెట్లు తీశాడు.

99 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఢిల్లీ.. ఈసారి కూడా తడబడింది. ఓ దశలో భారీ స్కోర్ చేసేలా కనిపించినా చివరికి 277 పరుగులకే పరిమితమై, జమ్మూ ముందు 179 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. ఈ లక్ష్యాన్ని జమ్మూ ఆడుతూపాడుతూ ఛేదించింది. ఓపెనర్ కమ్రాన్ అజేయ శతకంతో జమ్మూను గెలుపు తీరాలకు చేర్చాడు. ఈ గెలుపు జమ్మూ అండ్ కశ్మీర్ క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంది.

# ఢిల్లీ మృతుల కుటుంబాలకు గంభీర్ సంతాపం



దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్ర కోట సమీపంలో సోమవారం సాయంత్రం భారీ పేలుడులో మృతుల కుటుంబాలకు టీమిండియా హెడ్ కోచ్, మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్ సంతాపం తెలిపాడు సంభవించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ 1 వద్ద కారులో భారీ పేలుడు జరిగి.. 12 మంది దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు, ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీలో జరిగిన పేలుడు కారణంగా ప్రాణనష్టం సంభవించడం బాధాకరమని గంభీర్ విచారం వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టాడు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని గంభీర్ తన 'ఎక్స్' అకౌంట్ లో పోస్ట్ చేశాడు. గౌతమ్ గంభీర్ భారత్ జట్టు కోచ్ పదవి చేపట్టడానికి ముందు 2019 నుంచి 2024 వరకు తూర్పు ఢిల్లీ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా కొనసాగాడు.

**కోల్‌కతాలో భద్రత పెంపు**

సౌతాఫ్రికా జట్టు పస్తుతం భారత్‌లో పర్యటిస్తోంది. నవంబర్ 14న టీమిండియా, సఫారీల మధ్య కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఢిల్లీ పేలుడు నేపథ్యంలో కోల్‌కతాలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. అలాగే భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు ఆటగాళ్లకు భద్రత కట్టుదిట్టం చేశారు. వారు బస చేయనున్న హోటళ్ల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోల్‌కతా సీపీ మనోజ్ వర్మ మంగళవారం ఈడెన్ గార్డెన్స్‌ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

# టాస్ కోసం స్పెషల్ గోల్డ్ కాయిన్

భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఈ నెల 14 నుంచి రెండు టెస్టుల సిరీస్ మొదలుకానుంది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి గువాహటిలో జరగనుంది. ఈ సిరీస్‌లో టాస్ కోసం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) ప్రత్యేక బంగారు నాణెంను తయారు చేయించింది. ఈ గోల్డ్ కాయిన్‌కు ఒక వైపు భారత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రాన్ని, మరోవైపు జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా చిత్రం ముద్రించారు. శాంతి, స్వేచ్ఛ, అహింస మార్గంలో నడిచిన ఈ మహనీయుల గౌరవార్థం ఈ స్పెషల్ కాయిన్ రూపొందించారు. ఈ ప్రత్యేక నాణెంను సిరీస్‌లోని రెండు మ్యాచ్‌ల్లోనూ టాస్ సందర్భంగా ఉపయోగించనున్నట్లు క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ తెలిపారు. 2015 నుంచి ఇరుజట్ల మధ్య జరిగే టెస్టు సిరీస్‌ను మహాత్మా గాంధీ, నెల్సన్ మండేలా గౌరవార్థం ఫ్రీడమ్ ట్రోఫీగా పిలుస్తున్న సంగతి తెలిసిందే.

ఆరేళ్ల తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. దీంతో మ్యాచ్‌పై అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. మొదటి మూడు రోజుల టికెట్లు దాదాపుగా అమ్ముడైనట్లు క్యాబ్ ట్రెజరర్ సంజయ్ దాస్ పేర్కొన్నారు. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌ను తయారు చేయాలని టీమ్ ఇండియా మేనేజ్‌మెంట్ కోరలేదని క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ వెల్లడించాడు. దీంతో ఇటు బ్యాటర్లకు, అటు బౌలర్లకు అనుకూలించేలా సమతూకపు పిచ్ ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం భారీ పేలుడు సంభవించడంతో ఈడెన్ గార్డెన్స్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆటగాళ్లు, ప్రేక్షకుల భద్రత కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# చెన్నైకి సంజూ ఖాయమేనా..




రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్.. ఈ సారి ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వస్తాడనే వార్తలు వినిపిస్తున్న వేళ వాటికి బలం చేకూర్చే ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. సోషల్ మీడియా వేదికగా సంజూకు చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంఛైజీ బర్త్‌డే విషెస్ చెప్పింది. మోర్ పవర్ టూ యూ, సంజూ.. విషింగ్ యూ ఏ సూపర్ బర్త్ డే' అంటూ పోస్ట్ చేసింది. దీంతో అతడు సీఎస్కేలోకి వస్తాడన్న వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది.

ఐపీఎల్ -2026కు ముందు చెన్నై సూపర్‌కింగ్స్ ట్రేడ్ ద్వారా సంజుశాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్ నుంచి తన జట్టులోకి తెచ్చుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. దానికి బదులుగా ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, సామ్ కరన్‌ను రాజస్థాన్‌కు ఇస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకైతే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. డిసెంబర్ 15న ఐపీఎల్ వేలం నిర్వహించాలని బీసీసీఐ యోచిస్తున్నట్లుగా జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో నవంబర్ 15 లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటెన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుంది. దీంతో సంజుశాంసన్ ట్రేడ్‌కు సంబంధించి మరో మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

ఒకవేళ సంజు శాంసన్ ను జట్టులోకి తీసుకున్నా, చెన్నై కెప్టెన్‌గా మాత్రం రుతురాజ్ గైక్వాడ్ కొనసాగే అవకాశముందని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తన అభిప్రాయం వ్యక్తంచేశాడు. 'సంజు శాంసన్ చెన్నై తరఫున మొదటి సీజన్లోనే కెప్టెన్సీ దక్కించుకుంటాడని నేనైతే అనుకోవడం లేదు. ఒక ఆటగాడికి మొదటి సంవత్సరంలోనే ఫ్రాంచైజీ కెప్టెన్సీ ఇవ్వకపోవచ్చు. రుతురాజ్ గైక్వాడే సారథిగా కొనసాగుతాడు. డీల్ కుదిరితే.. భవిష్యత్తులో మాత్రం తప్పకుండా సంజు శాంసన్‌ను సీఎస్కే కెప్టెన్గా చూస్తాం' అని అశ్విన్ అన్నాడు.

# తాండవం ప్రమోషన్స్.. మోతే



నందమూరి బాలకృష్ణ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు “అఖండ 2 తాండవం” కోసం సినీ అభిమానులు ఎంతగా ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏ చిన్న అప్‌డేట్ వచ్చినా.. ఆసక్తిగా ఫాలో అవుతున్నారు. పాన్ ఇండియా ప్రాజెక్టుగా దర్శకుడు బోయపాటి తెరకెక్కించిన ప్రాజెక్టు.. ఇప్పటికే భారీ అంచనాలు సెట్ చేసుకుందని చెప్పాలి. అలాంటి ప్రాజెక్టు కొద్ది రోజుల్లో థియేటర్స్‌లో తాండవం చేయనుంది. అయితే.. ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి మరింత కిక్ ఇచ్చేలా సాలిడ్ ప్రమోషనల్ ప్లానింగ్స్‌లో మేకర్స్ బిజీగా ఉన్నారట. పలుచోట్ల ప్రమోషనల్ ఈవెంట్స్‌ని సెట్ చేస్తున్నారట. ముంబై, చెన్నై నార్త్‌లో మరికొన్ని ముఖ్య ప్రాంతాల్లో ప్రమోషనల్ ఈవెంట్స్ నిర్వహిస్తారని టాక్. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం సమకూరిస్తే.. 14 రీల్ ప్లస్ నిర్మిస్తోంది. డిసెంబర్ 5న సినిమా గ్రాండ్‌గా థియేటర్స్‌కు రానుంది.

# డబుల్ ట్రీట్ ఉంటుందా?




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా రాశిఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రమే ఉస్తాద్ భగత్ సింగ్. మంచి అంచనాలున్న సినిమానుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ని ఇప్పటికే సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సాంగ్‌ని ఏడాదికి ముగింపుగా జనవరి 31న విడుదల చేస్తున్నట్టుగా టాక్ వచ్చింది. అయితే, అదే రోజున మరో ట్రీట్ మెగా ఫ్యాన్స్‌కి రానుందన్నట్టు మరో టాక్ ఫ్రెష్‌గా మొదలైంది. జనవరి 31న పెద్ది సినిమానుంచి రెండో సాంగ్‌ని వదలాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇదే నిజమైతే మాత్రం ఆరోజు మెగా ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ అని చెప్పాలి. మరి వీటిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఉస్తాద్ భగత్ సింగ్‌కి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుంటే.. పెద్ది చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్న విషయం తెలిసిందే.

# నరేష్‌కు హిట్టుపడనుందా?



హీరో అల్లరి నరేష్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం ‘12ఏ రైల్వే కాలనీ’. ఇప్పటికే వైవిధ్యమైన టైటిల్‌తో ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ‘పొలిమేర’, ‘పొలిమేర–2’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి కథను అందిస్తుండటంతో.. మూవీపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రాన్ని నాని కసరగడ్డ డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీ ఎలా ఉండబోతుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. తాజాగా చిత్రం నుండి మేకర్స్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం సస్పెన్స్, క్రైమ్ అండ్ థ్రిల్లర్ అంశాలతో కట్ చేశారు. ఓ కేసుకు సంబంధించిన ఇన్వెస్టిగేషన్‌ను ఈ సినిమా కథగా మనకు చూపించబోతున్నారు. ఇక ఇందులోని సస్పెన్స్ అంశాలు ప్రేక్షకులను థ్రిల్ చేయడం ఖాయమని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.సినిమాలో అల్లరి నరేష్ మరోసారి సీరియస్ పాత్రలో కనిపించనున్నాడు.ఇక డైలాగ్ కింగ్ సాయికుమార్, హీరోయిన్ కామాక్షి భాస్కర్ల తదితరులు తమ పర్ఫార్మెన్స్‌లతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న సినిమాను శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు.ఈ సినిమా నవంబర్ 21న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది.

# నాలుగు తరాల ‘గత వైభవం’!



గత జన్మల నేపథ్యంతో సాగే కథలంటే తనకు ఇష్టమని, ఆ బ్యాక్ డ్రాప్‌లో వస్తున్న చిత్రమే ‘గత వైభవం’ అని నటుడు నాగార్జున తెలిపారు. సినిమా కోసం టీమ్ ఎంతగా కష్టపడిందో ట్రైలర్ చూస్తే అర్థమైందన్నారు. మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరై నాగ్ సందడి చేశారు. సినిమా విజయం అందుకోవాలని ఆకాంక్షించారు.. “ఈ సినిమా గురించి ఆషిక ఎప్పటినుంచో నాకు చెబుతోంది. గత జన్మల కాన్సెప్టు చిత్రాలంటే నాకు చాలా ఇష్టం. నాన్న నటించిన ‘మూగ మనసులు’తో ఈ కథలపై ఆసక్తి మొదలైంది. ఆ ఇష్టంతోనే ‘జానకి రాముడు’లో నటించా, రెండూ సూపర్‌హిట్ అయ్యాయి. ‘గత వైభవం’ నాలుగుతరాల కథ. తొలి సినిమా కనుక దుష్యంత్ ఎంత టెన్షన్‌గా ఉన్నాడో ఊహించగలను. ఆషిక చక్కని నటి అని ఆమెను చూసిన ప్రతిసారీ అనుకుంటుంటా” అని కొనియాడారు. దుష్యంత్, ఆషికా రంగనాథ్ జంటగా నటించిన సినిమా ఇది. సునీల్ కుమార్ తెరకెక్కించిన చిత్రం ఈనెల 14న విడుదల కానుంది. అదే రోజున నాగార్జున ‘శివ’ మూవీ రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. రొటీన్‌కు భిన్నంగా ప్రయాణించాలన్న ఉద్దేశంతోనే తొలి ప్రయత్నంలోనే ఫాంటసీ మూవీలో నటించానని దుష్యంత్ ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. అన్ని భాషల చిత్రాలు చూస్తానని, కొత్త నటుడినుంచి కూడా ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటానని తెలిపారు. రాజకీయ నేపథ్య కుటుంబమైనా తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉండాలనుకుంటానని పేర్కొన్నారు. ఆషిక మాట్లాడుతూ.. “ఇలాంటి బ్యాక్ డ్రాప్ చిత్రాల్లో నేను ఇంతకుముందు నటించలేదు. దేవకన్య పాత్ర కోసం ఆభరణాలు ధరించి, యాక్ట్ చేయడం సవాలు అనిపించింది” అని అన్నారు.

# ‘కాంత’ కథ అదేనా!?



దుల్కర్ సల్మాన్ పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ తర్వాత ఇప్పుడు ఆయన ‘కాంత’ చిత్రంతో ప్రేక్షకుల ముందయికు రాబోతున్నాడు. టీజర్, ట్రైలర్ చూసి ఇది కూడా మరో క్లాసిక్‌గా నిలుస్తుందనే అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న ‘కాంత’ ఒక బయోపిక్ చిత్రమన్న టాక్ బలపడుతోంది. తమిళ సినీ లెజెండ్ ఎంకే త్యాగరాజన్ జీవితం ఆధారంగా కథ ఉండొచ్చని తమిళ వర్గాల అంచనా. స్టేజ్ సింగర్‌గా కెరీర్ ప్రారంభించిన త్యాగరాజన్, ‘హరిదాస్’తో స్టార్‌గా ఎదిగాడు. కానీ 1944లో హత్య కేసుతో ఆయన జీవితం మారిపోయింది. నిర్దోషిగా బయటపడ్డా, తిరిగి నిలబడలేకపోయాడు. అదే కథను ‘కాంత’లో దుల్కర్ తెరపై చూపించనున్నాడని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా నవంబర్ 14న గ్రాండ్ రిలీజ్ అవుతుండగా భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తోంది.

# పండుగకు రాజాసాబ్ పక్కానట



2026 సంక్రాంతికి.. ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ‘ది రాజాసాబ్’ గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని జనవరి 9న థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. అయితే, ఈ చిత్ర షూటింగ్ ఇంకా పూర్తికాలేదని, రీషూట్లు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తుండటంతో.. సినిమా పండగకు వస్తుందో లేదోనని ఫ్యాన్స్ టెన్షన్‌లో ఉన్నారట. ఈ వార్తలతో గందరగోళం నెలకొనడంతో దీనిపై మరోసారి క్లారిటీ ఇచ్చారు నిర్మాత ఎస్‌కెఎన్. “పండగకు వస్తున్నాం.. పండగ చేస్తున్నాం. ఇది పక్కా” అంటూ ఆయన ట్వీట్ చేయడంతో రాజా సాబ్ వాయిదా పడే అవకాశం లేదని తేలిపోయింది. దీంతో ఫ్యాన్స్ సోషల్ మీడియాలో సెలబ్రేషన్స్ మొదలెట్టారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్న సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు.

# అదే గ్లామర్.. అమలా

*మొన్నటివరకు బొద్దుగా కనిపించిన అమలాపాల్... ఇప్పుడు తిరిగి మునుపటి ఫిజిక్‌ను సొంతం చేసుకుంది. గ్లామరస్‌గా తయారైంది. తాజాగా రిలీజ్ చేసిన ఫొటోల్లో ఆమె స్లిమ్‌నెస్ అట్రాక్టివ్‌గా ఉంది. తనలో గ్లామర్ ఇంకా తగ్గలేదని నిరూపించడం కోసం అమలాపాల్ ఆ ఫొటోల్ని విడుదల చేసిందనే అర్థం చేసుకోవాలి. 2023లో జగత్ దేశాయ్‌ను పెళ్లాడింది అమలాపాల్. ఆమెకిది రెండో పెళ్లి. జగత్ ద్వారా గతేడాది ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. బాబు ఆలనాపాలన కోసం తన టైమ్ మొత్తం కేటాయించింది. ఇప్పుడు మరోసారి ఆమె సినిమాల్లోకి రావాలనుకుంటోంది. ది గోట్ లైఫ్, లెవెల్ క్రాస్ సినిమాల తర్వాత ఆమె కొత్త ప్రాజెక్టులేవీ అంగీకరించలేదు. తాజాగా రిలీజ్ చేసిన ఫొటోలతో ఆమెకు అవకాశాలొస్తాయేమో చూడాలి.*

